ఆదివారం
ప్రజాశక్తి
జూన్ 19, 2005

కథా నిలయం



ఒకరి కోసం ఒకరుగా...

హ్యాపీ బర్త్‌డే

19.6.2005 నుంచి 25.6.2005 వరకు

నాగశ్రీ
2సం॥, 21.6.2003
శ్రీలక్ష్మిద
రాజేంద్రనగర్-హైదరాబాద్

ప్రవీణ్‌కుమార్
1సం॥, 26.6.2004
నాగేశ్వరమ్మ-మాణిక్యాలరావు
జంగారెడ్డిగూడెం-తూ॥గో॥

తేజ
జూన్-20
సుజాత-మత్తేశ్వరరావు
ముసలిమడుగు-ఖమ్మం

సుందరయ్య-లెనిన్‌బాబు
జూన్-20
కిరణ్‌కుమారి-ప్రభాకరరావు
ఆత్మకూరు-గుంటూరు

నిఖిత
2సం॥, 20.6.2003
బేబి-ప్రసాద్
తాడేపల్లి-గుంటూరు

స్రవంతి
1సం॥, 22.6.2004
లక్ష్మి-శంకర్
మైలారం-నిజామాబాద్

సోనిప్రియాంక
జూన్-22
లీలానాగేశ్వరి-సిద్ధార్థరావు
విశ్వేశ్వరయ్యపురం-తూ॥గో॥

అక్షర(వర్ష)
4సం॥, 24.6.2001
కిషన్
మాలగురిజాల-ఆదిలాబాద్

చైతన్య
6సం॥, జూన్-1999
సులోచన-అనంతయ్య
తీగలపల్లి-మ॥నగర్

రాహుల్
1సం॥, జూన్-2004
రజని-చైతన్య
వెంకటేశ్వరకాలనీ-భద్రాచలం

మేఘన
4సం॥, 25.6.2001
శ్రీచైతన్య-శ్రీనివాస్
భీమవరం-నల్లగొండ

చంద్రవంశీ
4సం॥, జూన్-2001
రాజ్యలక్ష్మి-వీరయ్య
గోల్కొండ క్రాస్ రోడ్డు-హైదరాబాద్

శరత్‌చంద్ర
4సం॥, జూన్-2001
నాగలక్ష్మి-కిషోర్
రైలుపేట-గుంటూరు



లెటర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



చేపమందు

జూన్ 5వ తేదీ కవర్‌స్టోరీగా ప్రచురించిన "చేపా... చేపా... చేపమందు నిజమేనా!?" విజ్ఞానదాయకంగా ఉంది. నిరూపింపబడని విధానాలకు ప్రభుత్వం ఈ విధంగా కలుగజేసుకోకుండా ఉంటేనే బాగుండేది. కవర్‌పేజీ వ్యాసం ఇలాంటి వైద్యవిధానాలపై సరైనరీతిలో ఆలోచింపజేసేవిధంగా ఉంది. డా॥ శైలజ గారి "చేప మందు అర్థంలేనిది" ఇంటర్వ్యూ ప్రధానవ్యాసానికి సపోర్టింగ్‌గా ఉంది. ఇటువంటి అనేక సామాజిక అంశాలపై ఇలాంటి పరిశోధక వ్యాసాలు విరివిగా రావాలి.

విలియం జాన్ కేరీ,

పాడేరు, విశాఖజిల్లా

కవర్‌స్టోరీ

చేపమందు, దాని శాస్త్రీయత గురించి పట్టించుకోకుండా జనం వెనుకపాటు ఆలోచనతో ఉంటే ఆ వెనుకబాటుతనాన్ని పోగొట్టడానికి బదులు దానిని ఇంకా పెంచే విధంగా ఏలినవారు వ్యవహరించడం తగనిపని. జనవిజ్ఞానవేదిక వారు సరైన సమయంలో కోర్టు దారిలోనూ, సాధ్యం కాకపోతే ప్రజానుకూల మేథావులతో కూడిన కమిటీలతో పరిశోధనకు పూనుకోవడం హర్షించదగ్గ విషయం. గేయానంద్ గారు అన్నట్టు ఆధునిక వైద్యం ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్లే ఇటువంటి అశాస్త్రీయ వైద్యవిధానాలు పుడుతున్నాయి. కవర్‌స్టోరీ వ్యాసం బాగుంది.

పాపిరెడ్డి శ్యామసుందరరావు,

ఏలూరు, పశ్చిమగోదావరిజిల్లా

దాన వీర టీచర్

రియల్‌స్టోరీ శీర్షికలో ప్రచురించిన టీచర్ పంచానన్ పడూయ్ గురించిన యాదార్థ గాథ చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. తన యావత్తు జీవితం,



జీతం, పెన్షన్, అవార్డుల ధనం, బంగారు పతకాలు అన్నీ బీదవిద్యార్థుల చదువు అవసరాలకు ఉపయోగించారని చదివితే ఆయన గురువులకే గురువు అనిపిస్తుంది.

జె సుధాకర్, టీచర్,

రావినూతల, ప్రకాశంజిల్లా

మేమూ సవ్యసాచులమే!

ఇంతిసంగతులలోని "సవ్యసాచులమే" రచన మమ్మల్నెంతగానో ఆకట్టుకుంది. లీనమై చదివింపజేసింది. మా అమ్మమ్మలు, అమ్మలు కన్నా కూడా ఒక అడుగు ముందుకు వేసి ఎదగాలి అనేది మాకు ఈ రచనద్వారా అర్థమయ్యింది. ఇంటిలోని వారి ఆలోచనల్లో ఆధునికత ఉండాలని ఆ రచన సూచించింది. ఇంతిసంగతుల వ్యాసం బాగుంది.

జె శ్రావణి, ఆడమ్స్ ఇంజనీరింగ్‌కాలేజీ,

పాల్వంచ, ఖమ్మంజిల్లా

ఇంతిసంగతి

ఈ వారం వ్యాసం మాలాంటివారిలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇంటాబయటా పనులు చక్కబెట్టుకుంటున్నప్పటికీ, ఇన్ని పనులు చేయగలమా అనే సంశయం విడిపోయింది. మనం చేయుగలం అనే ధైర్యాన్ని ఇచ్చింది. మనం సవ్యసాచులంగా ఉండటమే కాకుండా తమ ఆడపిల్లలు కూడా అలాగే ఉండాలని ప్రతీ తల్లీ వారిని ప్రోత్సహించి వారికి కావాల్సిన మనోధైర్యాన్ని కలిగించాలని చక్కటి సందేశాన్ని రచయిత్రి అందజేశారు. బాగుంది.

సిహెచ్ సీత,

కొత్తగూడెం, ఖమ్మంజిల్లా

పిల్లలు కాదు...

మే 29వ తేదీ సంచికలోని జీవనశైలి శీర్షికలోని "పిల్లలు కాదు పిడుగులు" వ్యాసం ఈ కంప్యూటర్ యుగంలో పిల్లల పెంపకం పట్ల పెద్దల వ్యవహార సరళి ఎలా ఉండాలో సూచించింది. వాళ్ళు అడిగినవన్నీ ఇస్తూ అతి గారాబం చేస్తే ఎలా చెడిపోతున్నారో వివరించారు. "ఎడబాటు" కథలో అయినవాళ్ళనీ, ఆత్మీయుల్ని చివరికి భార్యాభర్తల్ని కూడా ఎడబాటుకి గురిచేస్తున్న టీవీ గురించి చక్కగా వివరించారు.

ఎం లలిత,

కంచరాం, శ్రీకాకుళం జిల్లా

వసపిట్ట

మే 29వ తేదీ రియల్‌స్టోరీగా వచ్చిన "వసపిట్ట" వ్యాసంలో "బెస్ట్ నాన్‌నేటివ్ ఇంగ్లీష్ స్పీకర్"గా మానిక్ చంద్రచూడ్ అవార్డు అందుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. యువతకు ఆదర్శవంతంగా ఉంది.

జె అభిలాష్ గౌడ్,

ధన్‌వాడ, మహబూబ్‌నగర్‌జిల్లా.

సొమ్మొకరిది... సోకు ఎవరిదో...?!

సొమ్ము తానీషాది.. సోకు రాములోరిది.. మధ్యలో శిక్ష రామదాసుకు. మంచో చెడో... కంచర్లవారు భద్రాద్రి రాముణ్ణి, సీతమ్మను నగలతో దిగేశాడు. గుడిని ఉద్ధరించాడు. ఫలితం గోల్కొండలో కారాగారం. ఇప్పటికీ హైదరాబాద్‌లో అదొక దర్శనీయస్థలం. సర్కార్ ఖజానాకు చేరాల్సిన ధనం దేవుడికి చేరితే జరిగేదేమిటో తెలియచెప్పేందుకు మిగిలిన శిధిల సాక్ష్యం.

కాసింత కళాపోషణ వున్న తెలుగు వాడెవడికైనా ఆ బందీఖానాలో గోపన్న ఘోష విన్పిస్తుంది.

సీతమ్మకు చేయిస్తి... చింతాకు పతకము
ఆ పతకమునకు పట్టె.... పదివేల వరహాలు రామచంద్రా...
ఎవడబ్బసొమ్మని కులుకుతూ ఉన్నావు రామచంద్రా....

రామదాసు నిష్టూరపు పదాలు ఆ నేలమాళిగలో మారుమోగుతున్నట్లుంది.

ఆ పదాల నుండి మహత్తర గుణపాఠం లాగేశారు మనవాళ్లు. ప్రభుత్వ నిధులను దేవుడికి సమర్పించుకుంటే ఎంత ప్రమాదమో పసిగట్టారు. దేవుడి సొమ్మును మనమే కాజేస్తే ఏ పంచాయతీ ఉండదని చక్కగా తెలుసుకొన్నారు. ఎకరాలకు ఎకరాలు మింగేశారు.

'కలదు కలదన్నవాడు కలడో లేడో' గానీ వాడిపేర ఉన్న ఆస్తులు మాత్రం కోట్లకు కోట్లు చేస్తాయని ధర్మసూక్ష్మం గ్రహించేశారు. ఆది మధ్యాంతరహితుడికి ఆస్తులెందుకు? వాటికి విముక్తి మార్గం కనిపెట్టేశారు. మనుషులు చేసిన దేవుడు మరి... కిమ్మనకుండా ఉండిపోయాడు.

గుడి మాన్యాల అమ్మకాలను పత్రికలు తవ్వితీశాయి. ఇకనేం అధికారుల్లో కలకలం. నేతల్లో కలకలం. ఖద్దరు లోకం దద్దరిల్లింది. 'నేనెరుగ నేనెరుగ మీ బావనడుగు' అన్నట్లు ఒకరివైపు మరొకరు వేలెత్తి చూపారు. దొంగలుపడిన ఆర్నెల్లకు కుక్కలు మొరగనే మొరిగాయి. పోలీసులు దాడులు మొదలెట్టారు. ఇంత సమయమిచ్చాక కూడా ఏవైనా సాక్ష్యాలు తమ చేతికి తగిల్తే చేయగలిగిందేమీ లేదని 'పెద్దలు' చెప్పకనే చెప్పారు. ఇంతచేసినా దర్యాప్తు అనే పాతాళగడియకు చివరికి ఏం తగుల్తుందో ఆ భగవంతుడికే తెలియాలి. తప్పు... తప్పు...

ఆయనకే ఈ సత్యం తెలిసేట్లుంటే
పరిస్థితి ఇక్కడిదాకా ఎందుకొచ్చేది.

❖

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం.... . . . 4
కవర్‌స్టోరీ . . . 5
బాలల కథ . . . 11
బాలనేస్తాలు . . . 10
ఇంతి సంగతులు . . . 16
బాలనేస్తాలు . . . 12
ఓరా . . . 16
కచేరి . . . 17
ఆరోగ్యం . . . 18
పుస్తక పరిచయం . . . 20
న్యాయసలహాలు . . . 24

ఇంకా...

'హ్యాట్సాఫ్ రవీ... హ్యాట్సాఫ్'

కథ ... 8, 9

రియల్ స్టోరీ ... 14, 15

హాస్యగీతాల స్వర్ణలత

కళాసాహితి . . . 22, 23

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.350/- కే

హిందీ, తమిళం, కన్నడం మరియు మలయాళం స్పీకింగ్ ఇలా ఎన్నో కోర్సులు ఉచితం!

కోర్సుకి ఉపయోగపడే 5 ఉచిత పుస్తకాలు

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్లు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ.350/-కే ఇవన్నీ!

5 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ (5 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. ఇంగ్లీష్ డిక్షనరీ (ఆంగ్లపదం - తెలుగుఉచ్ఛారణ - తెలుగు అర్థం)
2. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
4. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
5. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

Free **12 రోజుల్లో 12 భాషలు** Free

(12 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. హిందీ స్పీకింగ్ కోర్సు	7. పంజాబీ స్పీకింగ్ కోర్సు
2. తమిళ్ స్పీకింగ్ కోర్సు	8. గుజరాతీ స్పీకింగ్ కోర్సు
3. కన్నడ స్పీకింగ్ కోర్సు	9. అరబిక్ స్పీకింగ్ కోర్సు
4. మలయాళం స్పీకింగ్ కోర్సు	10. ఉర్దూ స్పీకింగ్ కోర్సు
5. బెంగాలీ స్పీకింగ్ కోర్సు	11. ఒరియా స్పీకింగ్ కోర్సు
6. మరాఠీ స్పీకింగ్ కోర్సు	12. సాన్స్క్రిట్ స్పీకింగ్ కోర్సు

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది. -కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు. - వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను. - జె.శ్రీనివాసులు, తిరుపతి.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

STUDENTS' ENGLISH INSTITUTE

New No. 203, Habibullah Road, T.Nagar, Chennai - 17.

3337

నాకు 3 డివిజన్ల ఇంగ్లీష్ కోర్సు, 5 ఉచిత పుస్తకాలు మరియు 12 భాషల కోర్సులు (పాకెట్ సైజువి) ఇవన్నీ కలిపి కేవలం రూ.350/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: .... Age ....

Address: ....

....

....

.... Pincode


అరకిలో సెనగపిండి..
కేజి గోధుమపిండి..
గ్రూప్ వన్ పేపర్లో
కట్టి ఇవ్వు బాబూ...

ఏమండీ.. చూసారా... వీడు కూడా
మీలాగా మట్టి
తింటున్నాడు...

నాన్నా టాటా...
సుబ్బారావు టాటా...

కార్టూన్ కదంబం

మళ్ళీ చెప్తున్నా ఉద్యోగులు
సకాలంలో ఆఫీసుకి
వచ్చితీరాలంతే..!
బార్ అండ్ రెస్టారెంట్ ఓపెనింగ్
వెళదాంలే..!

ఒకరి కోసం ఒకరుగా...



ప్రతీ ఏడాదిలాగే ఈ వైశాఖమాస ముహూర్తాల పెళ్ళిళ్ళలో, ముల్లా-ఖాజీల దువాంతో జరిగే నిఖాలలో, చర్చిల-ఫాదర్ల వీలుబట్టి నిర్ణయమైన వెడ్డింగ్‌లల్లో అనేక మంది యువతీయువకులు వివాహబంధంలోకి వచ్చారు. దంపతులైె ఓ అనుబంధంలోకి ప్రవేశించారు. "కొత్తసంసారం" అనే టైటిల్‌తో ఒకింటివారయ్యారు. ఆలోచనల్లో వచ్చిన వేగం అనండి, భావాల్లో వచ్చిన మార్పు అనండి స్త్రీ పురుష సంబంధాల్లో అనూహ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా స్త్రీలలో వికసించిన స్వంత వ్యక్తిత్వం దాని వ్యక్తీకరణను నేటి భర్తలు స్వీకరించడంలో తరతమ భేదాలుంటున్నాయి. ప్రతీ చిన్న విషయానికీ భార్యా- భర్తలు తీవ్రంగా స్పందించడం కూడా ఎక్కువగా ఉంటోంది. అయినదానికీ కానిదానికీ చిలికిచిలికి గాలివానలు చేసుకుంటున్నారు. దాని తాకిడికి ఆ సంసార విరిజాజులపందిళ్ళు ఊగి,తూగిపోతున్నాయి. కాస్తంత సంయమనం, ఓర్పులతో "నా" అనే క్యారెక్టరు నుంచి కాక "నీ" - "మన" క్యారెక్టర్లలోకి మారిపోతే...అలా ఫస్టియరు, సెకండియరే కాదు...ఏన్నేళ్ళయినా కొత్తదంపతుల్లా ఉండగలిగితే...

వి నాగరత్న

'సఖ్యం సాప్తపదీనాం' అన్నారు. ఏడడుగులు కలసి నడిస్తే పెళ్ళి అనే బంధం ఏర్పడుతుంది. ఆ బంధం చిక్కుముడిగానో, సమస్యల వలయంగానో గాక చిక్కటి అనుబంధంగా, పవిత్ర ప్రేమానుబంధంగా రూపుదిద్దుకోవడం అరుదైన, అపురూపమయిన విషయం. సగటు మనిషి ఎవరో ఒకర్ని పెళ్ళి చేసుకుని ఏదో రకంగా సంసార శకటాన్ని ఈడుస్తుంటారు. అందులో ఆనందం కంటే వేదన పాళ్ళెక్కువగా వుంటుంది. కానీ అందుకు విరుద్ధంగా సంతోషపు చిరుగాలుల మధ్య నవ్వుల పూవులు పూయించుకుంటూ, బరువైన బాధ్యతలని కూడా అలవోకగా నెరవేర్చుకుంటూ, సరస శృంగారాలతో సంసార మధురిమలని అనుభవిస్తూ విజయ కేతనాన్ని ఎగురవేసే జంటలూ వున్నాయి.

"పెళ్ళంటే నూరేళ్ళ పంట" అని ఒక కవిగారు నిర్వచిస్తే 'కాదు, నూరేళ్ళ తంటా' అన్నారో తుంటరి. 'ప్రొద్దున, సాయంత్రం నడ్డి విరిగేట్లు చాకిరీ చేస్తోన్న ఇల్లాళ్ళు "పెళ్ళంటే నూరేళ్ళ వంట" అని కూడా అనుకోవడం కద్దు. ఏదేమైనా కలకాలం కలసి కాపురం చేయడం కోసం తమ పిల్లలకి జోడీ వెదకడంలో తల్లిదండ్రుల బాధ్యత ఎంతగానో వుంటుంది. సరైన సంబంధం దొరికేలోపు అనేక చెప్పులే కాదు వాళ్ళ కాళ్ళు కూడా అరుగుతాయి. వివాహమంటే ఏదో ఆషామాషీ వ్యవహారం కాదు. ఎన్నో లెక్కలేస్తారు. ఆరాలు తీస్తారు. ఒకప్పుడైతే అటు ఏడు తరాలు, ఇటు ఏడు తరాలు చూడాలనే వారు. ఇపుడు మరీ అంత లేకపోయినా ఈడు-జోడు, చదువు-హోదా, ఆస్తి-అంతస్తు, అందం-చందం, ఇలా బేరీజు వేసుకుని తమకి అనుకూలమైన సంబంధాన్ని ఖాయం చేసుకుంటారు. ఎంత ఆలోచించి, ఎన్ని అంచనాలేసి కుదిర్చిన పెళ్ళిలో అయినా కొన్ని లోపాలుండటం సహజం. నూటికి నూరుశాతం ఉత్తమోత్తమమైన వ్యక్తంటూ ఎవరూ వుండరు. అది గుర్తించి చిన్న చిన్న తప్పుల్ని క్షమిస్తూ, బలహీనతలని సరిపెట్టుకుంటూ, కష్టాలని అధిగమించే విజ్ఞత అవసరం. అటువంటి జంటలే చూడముచ్చటగా వుంటారు. అలాంటి దంపతులు పదిమందికీ ఆదర్శప్రాయమౌతారు.

'మేడ్ ఫర్ ఈచ్అదర్' లేదా 'ఒకరి కోసం ఒకరు" అన్పించే కొందరు భార్యాభర్తల వైఖరిని పరిశీలిద్దామా? మెచ్చుకోదగ్గ అంశాలుంటే, అవి మనలో లేనట్లయితే అలవర్చుకుందామా?

పాతికేళ్ళ వైవాహిక జీవితాన్ని పూర్తి చేసుకున్నారు ఇదుగో... ఈ పక్కనే ఫొటోలో కూర్చుని స్వచ్ఛంగా నవ్వుతూ ఫోజిచ్చిన శ్రీ బొబ్బా గోపాల కృష్ణ శ్రీమతి సుజాతలు. ఒక మెడికల్ కంపెనీలో రీజనల్ మేనేజర్‌గా పనిచేస్తోన్న శ్రీ గోపాలకృష్ణ ముఖంమీద నవ్వే తప్పించి విసుగు కన్పించదు. కష్టనష్టాలని కూడా హాస్యంతో తేల్చేసే స్వభావం. ఒక పనికిరాని అతి పాత వస్తువుని పురాతనమైన అపురూప ఏంటిక్ అని చెప్పగల తెలివితేటలు ఆయన సొత్తు. అతన్ని కొంచెం కదిలించిచూద్దాం. నవ్యమైన సంసారానికి నవాలక్ష కాకున్నా, కొద్దోగొప్పో చిట్కాలు చెప్పినా మనకి పనికొస్తాయి కదా!

పెళ్ళంటే ఏమిటి?

అమ్మో ఇలాంటి బరువైన ప్రశ్నలకి సమాధానం చెప్పడం నావల్ల కాదు. మా ఆవిణ్ణే అడగండి. (ఆవిడ కొంచెం బరువెక్కువలెండి) శ్రీమతి సుజాత నవ్వి 'మనసులు కలిసి జీవితాంతం స్నేహంగా వుండటమే పెళ్ళికి అర్థం' అని చెప్పారు.

ఎలాంటి భాగస్వామి కావాలనుకున్నారు?

అందర్లాగే అందమైన అమ్మాయి కోసం కలలు కన్నాను.

మరి ఆ కల తీరిందా?

టూమచ్. ఆవిడ పక్కనే వుండగా ఇలాంటి ప్రశ్న అడిగితే ఎలా చెప్పడం?

ఈవిణ్ణిగాక ఇంకెవర్నయినా చేసుకుంటే బాగుండును అన్పించిందా?

పోట్లాడుకున్నపుడు.

ఆవిడలో మీకు బాగా నచ్చే గుణం?

ఇల్లు నీట్‌గా వుంచుతుంది.

నచ్చని లక్షణం?

వారానికి రెండుసార్లు వంటచేసి ఫ్రిజ్‌లో పడేయడం.

అందుకు కోపగించుకుంటారా?

అంతలేదులే. అవి తినకపోతే నామీదే కోపగించుకుంటుంది.

ఆవిడ కోరికలు తీరుస్తారా?

తీర్చాలనుకుంటాను కానీ మీనా బజార్నీ, జువెలరీ షాపునీ నేనెక్కడ కొనగలను?

మీ పంతమే నెగ్గాలనుకుంటారా?

అంత సీన్ లేదు.

ఇంటి పనుల్లో ఆవిడకి హెల్ప్ చేస్తారా?

అలాంటి చిన్న చిన్న పనులు మన వల్లకాదు.

ఇన్ని ప్రశ్నలెందుగ్గానీ మీ సంసార జీవితం ఎలా వుంది?

సంతోషంగా వుంది. నేను సరదాగా మాట్లాడ్తానుగానీ సీరియస్‌గా ఆలోచిస్తాను. అనవసరమైన కలలతో జీవితాన్ని దుర్భరం చేసుకోవడం మంచి పద్ధతి కాదు. ప్రాక్టికల్ థింకింగ్ అనేది ముఖ్యం. లేనిదాని గురించి దుఃఖించే బదులు వున్నదానిని హాయిగా అనుభవించడం తెలివైన లక్షణం. నాలో ఆవిడకి, ఆవిడలో నాకు నచ్చని అంశాలు కొన్ని వుండచ్చు. అయినా హాయిగా వున్నాం. పెళ్ళంటే సర్దుకుని సంతోషంగా వుండటం.

మొదట అడిగిన ప్రశ్నకి ఇప్పుడు జవాబు చెప్పారన్నమాట.?!

అయితే ఇన్ వ్యాలిడా?!

అవును ఇన్‌టైంలో చెప్పలేదుగా...

అయినా ఇంటర్వ్యూ పూర్వకముందే చెప్పానుగా.



ఈ పక్కనే ఉన్న శ్రీ పొరుపల్లి వెంకటేశ్వర రావు - శ్రీమతి నాగరత్నంల పెళ్ళి 1954లో జరిగింది. అంటే అర్థశతాబ్దం దాటింది. ఇప్పటికీ వాళ్ళెంతో అన్యోన్యంగా వున్నారు. ఆ రహస్యమేమిటని వాళ్ళని ప్రశ్నించినపుడు ఇద్దరూ శాంతంగా, గంభీరంగా నవ్వేరు.

రెండు నిమిషాలాగి ఆయనిలా చెప్పారు. "నేనొక పేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి పగలనక, రేయనక కష్టపడి కొంత డబ్బు, పొలము సంపాదించాను. నాలాగే పేద కుటుంబంలో పుట్టి, నెమ్మదస్తురాలైన భార్య కావాలనుకున్నాను. అలాగే జరిగింది. పెళ్ళంటే భార్యా భర్తలిద్దరూ ఎవరి బాధ్యతల్ని వాళ్ళు సక్రమంగా నిర్వర్తించడం. ఇద్దరికిద్దరమూ కష్టజీవులం, బాధ్యత తెల్సినవాళ్ళంగనుక మా మధ్య ఎప్పుడూ విభేదాలు తలెత్తలేదు. ఆవిడలో నాకు నచ్చని గుణం అంటూ ఏదీ లేదు.

నేను వ్యవసాయంతోబాటు నాలుగైదు వ్యాపారాలు చేశాను. వాటివల్ల కుటుంబ స్థాయి పెరిగినప్పటికీ మధ్యలో నష్టాలొచ్చి బాగా చితికిపోయిన సందర్భాలున్నాయి. అలాంటప్పుడు నా భార్య అర్థం చేసుకుని ఎంతో సహకరించిందే గానీ నన్నెంతమాత్రం నొప్పించలేదు. ఆవిడ నాకు నిజంగా అర్ధాంగి"

'అయితే మీ మధ్య ఎన్నడూ కలహాలు తలెత్తలేదా?' అని ప్రశ్నించినపుడు "ఆవిడ నామాట వినకపోతేగా విభేదాలు తలెత్తేది?! నాకే లోటూలేకుండా అన్నీ అమర్చిపెట్టేది. ఇక పేచీ ఏముంది? పోనీ భార్య పుట్టింటి నుంచి ఏదైనా ఆశించి అవి రాకుంటే స్పర్థలొస్తాయి. నాకు నా స్వశక్తి మీదే తప్పించి మరెవర్నుంచీ ఆశించడం ఇష్టంలేదు. కనుక ఆ రకంగానూ కలహించే అవకాశం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆవిడ నా ఇష్టాయిష్టాలకి వ్యతిరేకంగా ఎన్నడూ నడుచుకోలేదు. అలాగే తనకి పెద్ద కోరికలంటూ అస్సలు లేవు. నోరు తెరచి ఏమీ అడిగే స్వభావం కాదు. అందువల్ల నేనే తన అవసరాలన్నీ గుర్తించి జాగ్రత్త తీసుకునేవాణ్ణి" అన్నారు.

'కేవలం వ్యవసాయం, వ్యాపారమేనా... ఇంటి పనుల్లో ఆవిడకి చేదోడుగా వుండేవారా?' అనడిగితే ఆయన నవ్వి "ఇంటి పనుల్లో అవసరమైతే సాయపడటానికి నాకేం అభ్యంతరం లేదు. కానీ అలాంటి అవకాశం రాలేదు. మగవాళ్ళు ఇంటిపనులు చేస్తే తప్పు అనుకునే రోజులు అవి. పైగా ఆవిడ ఇంటిపట్టునే వుంటుంది. కనుక కావల్సినంత తీరిక" అన్నారు. ఆనాటి కాలానికి చెందిన అన్యోన్యమైన జంటగా వీరిని చెప్పుకోవచ్చు.

విజయలక్ష్మి-కుమార్‌లు

సుఖ జీవనం గడపడానికి ముఖ్యంగా కావల్సింది రాజీ మనస్తత్వం అని వారిని చూస్తే అర్థమైంది. ఏవైనా లోపాలు, బలహీనతలు వున్నా అర్థం చేసుకుని సర్దుకుంటే ఇక సమస్యేం వుంది?

సుజాతగారు ఇంటిని ఒక దుమ్ముకణం కూడా లేకుండా శుభ్రంగా వుంచి చక్కటి ఇంటీరియర్ డెకొరేషన్తో తీర్చిదిద్దుతుంది కానీ ప్రస్తుతం ఆరోగ్యం అంతగా సహకరించక రోజూ వంట చేయాలంటే విసుగు. "మైక్రోవేవ్ ఓవెన్లో వేడి చేసుకుంటే తాజాగానే వుంటుంది. మొన్నటిదాకా చేశాను. ఇపుడింత అధునాతన సౌకర్యాలుండగా నడుములు పడిపోయేట్లు కష్టపడాల్సిన అవసరం కూడా లేదు కదా" అనుకుంటారావిడ.

"నువ్వేమైనా ఉద్యోగం చేస్తున్నావా, ఊళ్ళేలుతున్నావా? తిని కూర్చుని రోజూ వంట కూడా చేయవా?" అని పోట్లాడే స్వభావం అతనిదైతే ఆ సంసారంలో సరాగాలకి బదులు అపస్వరాలు చోటుచేసుకునేవి. కానీ అందుకు పూర్తి విరుద్ధంగా "ఈ ఫ్రిజ్ ఎవరు కనిపెట్టార్రా బాబూ? రోజూ తాజాకూరలు తినే యోగం లేకుండా పోయింది" అంటూ బలహీనతలని నవ్వుల్లో సరిపెట్టే మనస్తత్వం కనుక పేచీ లేకుండా పోయింది. వితండవాదాలు చేసి వివాదాలు కొని తెచ్చుకోవడం విజ్ఞుల లక్షణం కాదు. వివేకంతో మెలిగేవారి కాపురాలే పదికాలాలపాటు నిలిచి పసిడిపూలు పూస్తున్నాయి. ఇసిఐయల్ లో టెక్నికల్ ఆఫీసరుగా పనిచేస్తోన్న శ్రీమతి శారద, హెచ్‌బిఎల్ లో ఎకౌంట్స్ ఆఫీసరుగా పనిచేస్తోన్న శ్రీ వెంకటేశ్వరావుల వివాహమై ఒక పుష్కరం పూర్తయింది. ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా వున్నారు. భార్యాభర్తలిద్దరికీ పరస్పరం నిజమైన అభిమానం, గౌరవం వున్నటయితే వాళ్ళిదరూ తప్పక ఆదర్శప్రాయమైన దాంపత్య జీవితాన్ని గడపగల్గుతారని ఇలాంటి జంటల్ని చూసినప్పుడు అవగతమవుతుంది. పెళ్ళయింది కనుక కలిసుండక తప్పదు అన్నట్లు గాక ఆ వ్యక్తిని మనస్ఫూర్తిగా అభిమానించి, వారిలో మంచి లక్ష్యణాలని మెచ్చుకోగల ఔన్నత్యం వున్నపుడు ఒకరికొకరు ఆత్మీయులవుతారు. స్నేహ సౌరభాలు వ్యాపించి సంసారం సుగంధ భరితమౌతుంది.

శ్రీమతి శారద "ఆయన ఆదర్శాలున్న వ్యక్తి. పెద్దలు కుదిర్చిన పెళ్ళే ఐనప్పటికీ ఎలాంటి కట్నకానుకలకీ ఆశించకుండా నన్ను చేసుకున్నారు. పెళ్ళి తర్వాత నేను పై చదువులు చదువుతానంటే తనని మించి పోతాననే కాంప్లెక్స్ ఎంతమాత్రం లేకుండా సరేనన్నారు. అంతేకాదు డబ్బుపట్ల వ్యామోహం లేదు. బాధ్యతలు పంచుకునే వ్యక్తి నాకు భర్తగా దొరికినందుకు ఎంతో సంతృప్తిగా వుంది. బయటివాళ్ళ దగ్గర అనవసరంగా మొహమాటానికి పోయి నష్టపోతుంటారు. అలాంటప్పుడు మాత్రం కోపం వస్తుంది. తాత్కాలికంగా నా కోపాన్ని ప్రదర్శించినా తర్వాత సర్దుకుంటాను. ఎన్నో మంచి లక్షణాలున్న ఆయన్లో ఇదో చిన్న బలహీనత. నిజానికి ఇది బలహీనత కూడా కాదేమో. అతి మంచితనం అనాలి. అయితే దానివల్ల మనకి అన్యాయం జరుగుతుందని కూడా గ్రహించాలికదా" అంటూ తల పంకించారావిడ.

మొత్తానికి మీరు సుఖంగా జీవిస్తున్నట్లేగా అనడిగితే... "సెంట్ పర్సెంట్. చిన్న చిన్న అసంతృప్తులు సహజం. అప్పుడప్పుడూ ఒక మిరపకాయ బజ్జీ లేకుండా మొత్తం తీయగా వుంటే మొహం మొత్తదూ?" అంటూ హాయిగా నవ్వేశారావిడ.



రాజ్యలక్ష్మి-అర్జునరావు దంపతులు

ఇక రాజ్యలక్ష్మి- అర్జునరావు, వరలక్ష్మి-సుందర్, జయశ్రీ-వేణుగోపాల్, విజయలక్ష్మి- కుమార్ దంపతులు కూడా విజయవంతమైన సంసారనౌకల్లో ప్రయాణిస్తోన్నవారే.

వాళ్ళ నుండి రాబట్టిన సమాధానాల వల్ల అర్థమైన ముఖ్యాంశాలు ఇవి: *1) ఒకరినొకరు అర్థం చేసుకొని చిన్న చిన్న లోపాలున్నా సరిపెట్టుకోవాలి, 2) సరిపెట్టుకోలేని విషయాలయితే నచ్చజెప్పి మార్చాలి, 3) పంతాలు, పట్టింపులకు పోకూడదు, 4) పెత్తనం చేసే స్వభావం వుండకూడదు, 5) భర్త అంటే యజమని, భార్య అంటే గులాము అనే నాటు ఆలోచన్లు లేకుండా పరస్పరం స్నేహితుల్లా వుండాలి, 6) రెండోవారి అభిప్రాయానిక్కూడా విలువ ఇవ్వాలి, 7) ఒకరి పట్ల ఒకరికి ఏ మాత్రం చులకన భావమున్నా ఆ సంసారంలో అనురాగం లుప్తమైనట్లే, 8) కథల్లో, సినిమాల్లో చూపినట్లు అత్యుత్తమ లక్షణాల హీరోలు, హీరోయిన్లు నిజజీవితంలో వుండరు. నిష్పత్తి తేడాతో మంచి చెడూ కలగలిసి వుంటుంది. ఆలుమగలు ఆ విషయం గుర్తించి మసలుకోవాలి, 9) దంపతులిద్దరిలో ఎవరు పొదుపుగా ఖర్చుపెట్ట గల్గితే వారే ఆర్థిక విషయాలు చూసుకోవడం అన్ని విధాలా మంచిది, 10) భార్య కూడా ఉద్యోగస్తురాలైతే భర్త విధిగా ఇంటి పనులు అందుకోవాలి. అన్ని పనులూ కేవలం ఆవిడే చేయాలంటే అలసిపోయి విరక్తికి లోనవుతుంది. అందుకు కారకుడైన భర్తమీద ఆవిడకేమాత్రం గౌరవాభిమానాలు వుండవు, 11) భార్య జీతం అణాపైసల్లో లెక్క చెప్పాలనుకునే వైఖరి మారాలి. నలుగురిలో తిరిగే ఆమెకి అనుకోని అవసరాలు ఎదురౌతాయని గుర్తించాలి. 12) ఇల్లు, ఆఫీసులకే పరిమితం కాకుండా వీలైనంత ఎక్కువగా ఇతర ప్రదేశాలకి వెళ్ళడం అలవాటు చేసుకోవాలి బంధు మిత్రుల ఇళ్ళు, చూడదగ్గ ప్రదేశాలు, సినిమాలు, పార్కులు, హోటళ్ళు, షాపింగులు - ఇలా బయటకు వెళ్ళటం వల్ల శారీరకంగా, మానసికంగా కూడా ఎంతో ఉత్తేజం కలిగి ఒకరి పట్ల ఒకరికి ప్రేమాభిమానాలు అధికమౌతాయి.*

ఇలా చెప్పుకుంటూ పోతే నీతిసూత్రాలు వల్లించినట్లుంటుంది. ఈ అంశాలు దాదాపు అందరికీ తెలిసినవే. కల్పనలో, సరికొత్త నిర్వచనాలో కాదు. పేచీ ఎక్కడొస్తుందటే ఆ తెలిసిన వాటిని అమలుపరచడంలోనే. అందుకే నూటికి తొంభై కాపురాలు నిరాశా నిస్పృహలకి లోనవుతున్నాయి. కఠోరమైన జీవితవాస్తవాలని గుర్తించి రాజీపడి బ్రతికేవారి కాపురాలు అనురాగ గోపురాలవుతాయి. ఎన్ని చెప్పినా, ఎంతో హేమాహేమీలనుకున్నా ఒక్కోసారి అనుకున్నది సాధించలేకపోవచ్చు ఎన్ని ఎంక్వయిరీ కమిటీలేసినా అసలు వ్యక్తి నైజం దగ్గరికెళ్ళేవరకూ ఏమిటో తెలియకపోవచ్చు. లేదా ఇద్దరికిద్దరూ విడిగా మంచివాళ్ళే అయినా పరస్పరం పొసగకపోవచ్చు. అందుకే పెళ్ళి అనేది లాటరీ అన్పిస్తుంది లాటరీ టికెట్ లక్షకొక్కరికి తగిలినట్లు పూర్తిగా అనుకూలమైన వ్యక్తి అతికొద్దిమందికి తారసపడతారు.

అయితే అనుకున్న స్థాయిలో అనుకూలమైన భాగస్వామి దొరకనంత మాత్రాన విరక్తి చెందడమో, విడాకులే శరణ్యం అనుకోవడమో సరికాదు కదా! ఎందులోనూ లంగరందకపోతే ఆ పని ఎటూ తప్పదు. కానీ సాధ్యమైనంత వరకూ సంసార అంకురం ఏపుగా పెరిగేట్లు చూస్తే సరాగాల పూలు పూస్తాయి. అందులోంచి అనురాగాల కాయలొస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఇల్లంటే ఇటుకలతో కట్టిన నాలుగ్గోడల గది కాదు. అది కేవలం నీడనిస్తుందే గానీ సేదతీర్చదు, హాయి నివ్వదు. నిజమైన ఇల్లంటే ప్రేమ, అవగాహన, బాధ్యత, విచక్షణ అనే నాలుగంశాలతో నిర్మితమవుతుంది. ఆ నాలుగూ వున్న సంసార గృహాల్లో మధురిమ లొలికే మోహన రాగాలు వినిపిస్తాయి. తమ ఓర్పు నేర్పులతో దాంపత్య జీవితాన్ని విజయవంతం చేసుకున్న ఆలుమగల స్ఫూర్తితో మరెంతో మంది ఆ బాటలో నడుస్తారని ఆశిద్దాం. జయకేతనాలు ఎగురవేయాలని ఆకాంక్షిద్దాం. ❋

"హలో! సంజయ్! నేను రవినిరా"

ఫోన్‌లో రవిగొంతు విన్న సంజయ్‌కి ఒకింత ఆనందం, మరొకింత ఆశ్చర్యం కలగా పులగంగా.

"హలో! రవీ! ఇన్నాళ్ళూ ఏమయ్యావురా, ఏ లోకం నుండి మాట్లాడుతున్నావ్‌రా, నీకోసం ఎన్నిచోట్ల వెదికానో తెలుసా, ఇంతకూ నా ఫోన్ నెంబర్ ఎలా సంపాదించావు త్వరగా చెప్పరా" మనసులో బాధ ఉప్పొంగగా ఆరాటంగా అడిగాడు సంజయ్.

"ఈ లోకం నుంచే, హైదరాబాద్ నుండే మాట్లాడుతున్నా, మిగతా విషయాలన్నీ కలిసినప్పుడు చెబుతాను, తెలుసుకోవాలనుకుంటే ఈ లోకంలో దేన్నైనా తెలుసుకోవచ్చు, అఫ్ట్రాల్ నీ ఫోన్‌నెంబర్ తెలుసుకోవడం అంతకష్టమేం కాదు. ముందు నీకో షాకింగ్ న్యూస్ చెప్పాలిరా" నవ్వుతూ అన్నాడు రవి.

"షాకింగ్ న్యూసా ఏమిటది?" ఆశ్చర్యంగా అడిగాడు సంజయ్.

"నేను పెళ్ళి చేసుకోబోతున్నాను" సంతోషంగా చెప్పాడు రవి.

హ్యాట్సాఫ్ రవి... హ్యాట్సాఫ్

జ్యోతి

"**వాట్!** నువ్వింకా పెళ్ళే చేసుకోలేదా" అదిరిపడ్డట్టుగా అన్నాడు సంజయ్.

"అందుకే కదరా ఇప్పుడు చేసుకుంటున్నాను. సరే అదంతా తర్వాత చెబుతాను. ముందు నువ్వుంటున్న ఇంటి అడ్రస్ చెప్పు. పెళ్ళి కార్డు తీసుకుని నీ ముందుంటాను" అన్నాడు రవి.

బాగ్‌లింగంపల్లి, రూపా అపార్ట్‌మెంట్స్ థర్డ్ ఫ్లోర్, ఫ్లాట్ నెంబర్ 3/403, మళ్ళీ చెప్పనా, అక్కర్లేదా. సరే అయితే ఇక నీకోసం వెయిట్ చేస్తూ ఉంటాను"

"ఓకే నేను వెంటనే బయలుదేరుతా... ఉంటాను" అంటూ ఫోన్‌పెట్టేసాడు రవి. సంజయ్ ప్రశాంతమైన మనస్సు, రవిఫోన్‌కాల్‌తో అల్లకల్లోలానికి గురైంది. తన మూలంగానే వాడు ఇన్నాళ్ళూ పెళ్ళి చేసుకుని ఉండడు? కానీ మరి ఇప్పుడు ఎవర్ని చేసుకోబోతున్నాడో? వాడికి నచ్చిన అప్సరస ఇప్పటికి మళ్ళీ దొరికి ఉంటుందా? అన్నీ ప్రశ్నలే. రవివస్తేనే వీటికి సమాధానం దొరుకుతుంది.

"సంజయ్! ఏమిటి అలా ఉన్నావ్, నీ ముఖంలో ఏదో బాధ, ఏం జరిగింది" అడుగుతున్నాడు కొలిగ్ విజయ్.

"అరె, విజయ్! నువ్వెప్పుడు వచ్చావ్. నేను నిన్ను గమనించలేదు" అన్నాడు సంజయ్.

"ఇందాక నువ్వు ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్నావే అప్పుడే. నిన్ను డిస్టర్బ్ చేయడం ఎందుకని అలా పక్కగా నిలబడ్డా, ఏమిటి విషయం, ఎందుకలా వున్నావ్, ఎనీథింగ్ ప్రాబ్లెమ్?" సోఫాలో కూర్చుంటూ అడిగాడు విజయ్.

"ఏం చెప్పమంటావు విజయ్, నువ్వు నేను ఉద్యోగంలో చేరాక మిత్రుడివి. కానీ ఇందాక ఫోన్‌లో మాట్లాడిన రవి నా చిన్ననాటి మిత్రుడు. వాడూ నేను కే.జీ నుండి పీ.జీ వరకూ ఇద్దరం కలిసే చదువుకున్నాం. నేనూ వాడూ డిగ్రీ నుండి ఒకే గదిలో ఉండి ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకొనే వాళ్ళం కానీ..." సంశయించాడు సంజయ్.

"చెప్పు సంజయ్ ఫరవాలేదు. నాతో చెప్పడానికేం... వివరంగా చెప్పు" అన్నాడు విజయ్.

"అదంతా ఒక పెద్ద కథ, నీకు బ్రీఫ్‌గా చెప్పడానికి ట్రై చేస్తా" అంటూ చెప్పసాగాడు సంజయ్.

"మేమిద్దరం ప్రాణ స్నేహితులం. అయితే రవి ప్రవర్తన చాలా చిత్రంగా ఉండేది. వాడి కంటికి ఏ అమ్మాయి కనబడినా ఆ అమ్మాయి అందాన్ని తదేకంగా చూసేవాడు. చివరికి మాకు పాఠాలు బోధించే పెళ్ళయిన ఆడ లెక్చరర్లను సైతం వాళ్ళు చెప్పే లెసెన్సు వినకుండా వారినే చూస్తూ గడిపేవాడు. అలాంటప్పుడు మాత్రం నేను వాడిని హెచ్చరిస్తూ ఉండేవాడిని. "రవీ! ఏంట్రా ఆ పిచ్చి చూపులు, వాళ్ళకు ఇది తెలిస్తే నీ గురించి చెడుగా అనుకుంటార్రా. ఒక్కసారి ఆలోచించరా, ఇది తప్పురా, మానుకోరా" అని అనేవాడిని. అందుకు వాడు "ఒరేయ్! సంజయ్ నీకేం తెలియదురా ఆ భగవంతుడు కళ్ళిచ్చింది అందమైన వాటిని చూసి ఆరాధించడానికి. అంతేకానీ అందంకనబడితే కళ్ళు మూసుక్కోమని కాదు" అని తనను తాను సమర్థించుకునేవాడు.

"అయితే అతని ప్రవర్తన వల్ల ఏదైనా ప్రాబ్లెమ్ ఫేస్ చేసావా" విజయ్ అడిగాడు.

"వాడి ప్రవర్తనవల్ల ఏమీ ఇబ్బందులు ఎదురుకాలేదు విజయ్, మా జూనియర్ శైలూ (శైలజ) కాలేజీ బ్యూటీగా పేరొచ్చింది. ఆమె నేనూ మనస్ఫూర్తిగా ప్రేమించుకున్నాం. నేను ఆమె అందాన్ని చూసి ప్రేమించలేదు. అంతకు మించిన ఆమె మంచి మనసును చూసి ప్రేమించా. కానీ రవి ఆమె అందాన్ని చూసి ప్రేమించాడు. వాడు ప్రేమించాడని నాకు కానీ, నేను ప్రేమించింది శైలూను అని వాడికి కానీ తెలువదు. అందుకే ఒకరోజు శైలూని ఒంటరిగా కలిసి వాడి ప్రేమవిషయం తెలియజేసాడట. అందుకు శైలు నిరాకరించి మా ప్రేమగురించి చెప్పిందట. మరి ఏమనుకున్నాడో నాతో ఏం చెప్పకుండా ముభావంగా ఉంటూ ఎలాగో ఫైనల్ పరీక్షలు అవ్వగానే పెట్టేబేడా సర్దుకుని వెళ్ళిపోయాడు. ఆ తరువాత వాళ్ళ ఊరు వెళ్ళా, వాడి కోసం నేనొస్తే వాడి గురించి ఏమీ చెప్పొద్దని తల్లిదండ్రులకు చెప్పి ఎక్కడికో వెళ్ళిపోయాడట. వాడికోసం ఎన్నోచోట్ల వెదికా.

ఆ తరువాత నాకు ఉద్యోగం రావడం, మా పెద్దల అనుమతితో నాకూ శైలూకు వివాహం జరగడం జరిగింది. నేను ఎల్లప్పుడూ రవి గురించి ఏదో ఒకటి అంటూ ఉండటం, వాడికోసం బాధపడటం, ఎంక్వయిరీ చేయడం చూసి ఓ రోజు శైలూ నాతో అసలు విషయం చెప్పింది. తనను ప్రేమించానన్నాడని అందుకు మా ప్రేమ విషయం చెప్పి అతని ప్రేమను నిరాకరించానని. ఆ రోజు తెలిసింది వాడు ఎందుకు అలా మారిపోయాడో, నాకు కనిపించకుండా ఎందుకు మాయమయ్యాడో. ఆ తరువాత నాకూ బాధ్యతలు పెరిగాయి. అందుకే రవి జ్ఞాపకాలను మనస్సులో ఓ పక్కగా ఉంచా. దాదాపు ఇది జరిగి పదేళ్ళు కావస్తోంది. ఈ రోజు వాడినుండి ఫోన్, అదీ పెండ్లి చేసుకోబోతున్నానంటూ. అంటే ఇన్నాళ్ళు పెళ్ళి చేసుకోకపోవడానికి కారణం, శైలూ వాడికి దక్కలేదనా కదూ. ఇప్పుడు చెప్పు వాడిగొంతు విన్న నా పరిస్థితి ఎలా ఉంటుందో" గాఢంగా ఊపిరి పీలుస్తూ అన్నాడు సంజయ్.

"సంజయ్! నీ మనో పరిస్థితి నేనూహించగలను. ఎనీ హౌ, రవి పెండ్లి చేసుకోబోతున్నాడూ అంటే, ఇన్నాళ్ళకయినా అతనికి నచ్చిన అందాలరాణి దొరికే ఉండాలి. కాబట్టి నువ్వు నిశ్చింతగా ఉండు. రవిరాక కోసం ఆనందంగా వేచి చూడు, నేను మళ్ళీ వస్తా, కాస్త పనుంది" అంటూ వెళ్ళిపోయాడు విజయ్.

రవి కోసం వేయికళ్ళతో చూడసాగాడు సంజయ్. రానే వచ్చాడు రవి.

"రారా రవీ! ఎన్నాళ్ళకు చూసానురా, నీలో ఎంత మార్పో తెలుస్తోందిరా" అంటూ ఆప్యాయంగా లోనికి తీసుకువచ్చాడు సంజయ్.

"ఒరేయ్, నువ్వెంత మారావో నీకు తెలియడంలేదురా, నువ్వూ చాలా మారిపోయావ్,

అవును శైలూ ఏది?" ఇల్లంతా కలియచూస్తూ అన్నాడు రవి.

"వాళ్ళ అమ్మగారికి సీరియస్‌గా ఉంటే పుట్టింటికెళ్ళింది"

"మరి పిల్లలు"

"ఇద్దరు, చిన్నవారు. వాళ్ళుకూడా శైలూతో వెళ్ళారు. అయినా ఇప్పుడు నా సంగతి వదిలెయ్, ఇన్నాళ్ళు ఏమయ్యావ్, ఇప్పుడేం చేస్తున్నావ్, నామీద కోపంతోనే ఇన్నేళ్ళూ పెళ్ళి చేసుకోకుండా ఉన్నావు కదూ, నువ్వు శైలూను ప్రేమించిన సంగతి నాకు ఎంతమాత్రం తెలియదురా రవీ..." సంజయ్ అంటూండంగానే

"ఒరేయ్! అంత మాటనకురా, అయినా ఇప్పుడవన్నీ ఎందుకురా అన్నాడు. గతాన్ని తవ్వుకుని ప్రయోజనం లేదు. గతం గతః.

"నేనొక అజ్ఞానిని అందుకే అలా మూర్ఖంగా ప్రవర్తించి నీ నుండి అలా దూరమయ్యాను. అందుకు నేనే నీకు సారీ చెప్పాలిరా" సంజయ్ చేయి పట్టుకుంటూ అన్నాడు రవి.

"ఇప్పుడు సారీల మాట పక్కన పెట్టెయ్, ఇంతకూ నువ్వు చేసుకోబోయే ఆ అందాలరాకుమారి ఎవరో త్వరగా చెప్పరా. ఆమె ఫొటో అయినా తెచ్చావా, తెస్తే వెంటనే చూపించు" అన్నాడు ఆతురతగా సంజయ్.

తన దగ్గర ఉన్న పర్సులోనుండి ఆమె ఫొటో తీసి సంజయ్ చేతికందించాడు రవి. ఆ ఫొటో చూస్తూనే కరెంట్ షాక్ తిన్నవాడిలా ఒక్కసారిగా ఫొటోను రవి మీదకు గిరాటేసాడు.

"ఛీ!ఛీ! ఇదేమిట్రా, ఇంత అసహ్యంగా ఉంది ఎక్కడ దొరికిందిరా" ముఖమంతా వికారంగా పెట్టి అన్నాడు సంజయ్.

"సంజయ్! అందం గురించేనా నువ్వు మాట్లాడేది, మనం చదువుకొనే రోజుల్లో ఉన్నట్టే ఇప్పుడూ ఉన్నామా, ఎంత మారామో తెలుసుగా. రోజు రోజుకూ తరిగిపోయే అందం గురించి ఎందుకురా అంత బాధ" అన్నాడు వేదాంతిలా.

"రవీ! నువ్వేనా ఇలా మాట్లాడుతుంది. ఒకప్పుడు అందంకోసమే కదరా ఆరాటపడేవాడివి. దానికోసమే బ్రతుకుతున్నట్టు మాట్లాడేవాడివి. ఏమిటి నీలో ఈ మార్పుకి కారణం?" ఆశ్చర్యంగా అన్నాడు సంజయ్.

"అమ్మ" రవి గొంతులో బాధ.

"ఏమయిందిరా అమ్మకు?" ఆరాటంగా సంజయ్ గొంతు.

"మా అమ్మ ఎంత అందంగా ఉండేదో నీకు తెలుసుకదా సంజయ్. మా అమ్మ అందమే నాకూ చెల్లాయికి వచ్చిందనే వారు అంతా. అలాంటి అమ్మ ముఖం ఒకరోజు వంటచేస్తూ ఉంటే ప్రమాదవశాత్తు మంటలులేచి ముఖానికి, తలకు అంటుకున్నాయి. జుట్టు ముఖం అంతా మాడిపోయింది. ఎంత వికృతంగా భయంకరంగా తయారయిందో చెప్పలేను. నేను అమ్మ దగ్గరికి వెళ్ళలేకపోయాను. నేను బాధతో తిండి తినలేదు. నీళ్ళు తాగలేదు. పాపం అమ్మే నన్ను దగ్గరకు పిలిచింది. ఆమెలో నాపై అదే అప్యాయత, అదే ప్రేమ, అదే లాలన. నా తలను ఒడిలో పెట్టుకుని ఎంతగానో ఓదార్చింది. ఆ ఒడిలో అదే వెచ్చదనం అమ్మ మనసులో అదే ప్రేమ. ఆ రోజు తెలిసిందిరా నాకు, ఏ ప్రమాదానికీ చెరగని స్థిరంగా నిలిచిపోయే అంతర్ సౌందర్యం ముందు ఏదో విధంగా నశించిపోయే బాహ్య సౌందర్యం ఎందుకూ పనికిరాదని తెలుసుకున్నాను. ఇప్పుడు చెప్పు ఆ ఫోటోలో అమ్మాయిని పెండ్లి చేసుకోవాలనుకోవడం తప్పా" తనలోని ఆవేదనను బయటకు వ్యక్తం చేసాడు రవి.

"కానీ మరీ అంత వికృతంగా ఏ జంతువో ప్రతీ అవయవాన్నీ కొరికేసినట్టుగా ఉందే మిత్రా" తనలోని అసహ్యాన్ని కనబడనీయకుండా అన్నాడు సంజయ్.

"అవును ఆమెను జంతువులు కొరికేసాయి. ఒకప్పుడు ఆమె కూడా చక్కగా సంసారం చేసుకుంటూ దర్జాగా ఒక బిడ్డకు తల్లిగా, ఒక భర్తకు భార్యగా ఉన్నదే" ఎటో చూస్తూ అన్నారు ఉద్వేగంగా రవి.

"అంటే నువ్వు పెళ్ళయిన బిడ్డతల్లిని చేసుకోబోతున్నావా" ఆశ్చర్యంగా అడిగాడు సంజయ్.

"ఇప్పుడు ఆమెకు ఎవ్వరూ లేరు" రవి.

"ఏమయ్యారు?" సంజయ్.

"ఆమె ఒక సునామీ బాధితురాలు" దీనంగా చెప్పాడు రవి.

"అంటే" ప్రశ్నార్థకంగా చూసాడు సంజయ్.

"డిసెంబర్ 26, ఘోరసునామీ ప్రమాదంలో ఈమె కూడా ఉంది. ఆ సునామీ అలలో ఎక్కడో మునిగి మరెక్కడో తేలింది. ఎన్నో రోజులు ఈదుకుంటూ సముద్రంలోని జీవరాశులు ఆమె అవయవాలను పీక్కుతింటూ ఉన్నా తన వారికోసం ఎంతగానో గాలించింది. భర్తను మూడేళ్ళ పసిబిడ్డను కన్నతల్లి దండ్రులను అందరినీ కోల్పోయిన ఒంటరి నిర్భాగ్యురాలు. తనవాళ్ళందరూ సునామీ తాకిడికి బలి అయ్యారని తెలిసి మతి స్థిమితాన్ని కోల్పోయింది" బాధతో గొంతు పెగల్లేదు రవికి.

"మరి ఈమె నీకెక్కడ దొరికింది" అడిగాడు సంజయ్.

"పత్రికల్లో తన గురించిన వివరాలు చూసి నేనే వెదుక్కుంటూ వెళ్ళి ఆమెను వెంటతీసుకుని వచ్చా. హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ ఇప్పించా, ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ఆమె మానసికంగా దెబ్బతిన్న మూలంగా, ఆమెను అక్కున చేర్చుకుని ఓదార్చేవారు కావాలన్నారు డాక్టర్లు, అందుకే ఆమెను పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నా, తల్లిలా లాలించి తండ్రిలా పాలించి, భర్తగా ప్రేమించి జీవితాంతం వెన్నంటి అండగా నిలవాలనుకున్నా" నిశ్చయంగా చెప్పాడు రవి.

"రవీ! ఎందుకురా ఇంతత్యాగం, ఎందరెందరో సునామీ బాధితులకు డబ్బు సాయం చేస్తున్నారు. నువ్వు నీకు చేతనయిన సాయంచేసి వదిలించుకోక..." సంజయ్‌మాట మధ్యలోనే...

"అవును, ఎందరెందరో దానధర్మాలు చేసారు కానీ అవి ఎంతమందికి స్వయంగా అందినావో వాటిమూలంగా ఎవరి జీవితాలు బాగుపడినాయో, మనం కళ్ళతో చూసామా? అయినా ఎవరో చేసిన విధంగానే నేనూ చేయాల్సిన అవసరం లేదు. నా మనసుకు నచ్చిన విధంగా నేను చేస్తున్నాను. కనీసం ఒక్క బాధార్తులనయినా స్వయంగా ఆదుకున్నానన్న తృప్తి నాకు కలిగితే చాలు అనిపించింది.

"రవీ! ఈ రోజుల్లో ఏ ఉద్యోగం, సద్యోగం లేనివాడు కూడా తనభార్య అందంగా ఉండాలనీ, సంపాదనపరురాలై ఉండాలనీ, కట్నకానుకలు ఘనంగా తీసుకురావాలనీ కోరుకుంటున్నారు. అలాంటిది ఆస్తి, అంతస్తు, మంచి ఉద్యోగం, అందం అన్నీ ఉండి కూడా పెళ్ళికూతురిని ఎంచుకొనే విషయంలో ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నావు. నీ నిర్ణయం లోకం అంతా హర్షించతగ్గది. నేనీ విషయాన్ని అన్ని పత్రికల వారికీ తెలియజేస్తాను, అందరూ ఈ విషయాన్ని రాసేలా చేస్తాను". ఆవేశంగా అన్నాడు సంజయ్.

"వద్దురా! సంజయ్! నన్నెవరో ఆకాశానికి ఎత్తాలని నేనీపని చేయడంలేదురా. నా ఆత్మతృప్తికోసం చేస్తున్నానంతే. నేను చేసే పని నీకు మంచిదనిపిస్తే మా పెళ్ళికి వచ్చి మమ్మల్ని మనస్పూర్తిగా ఆశీర్వదించు. అదే నేను కోరుకునేది" అన్నాడు సంజయ్ భుజంమీద చేయివేస్తూ రవి.

"రవి అంటే సూర్యుడు. అతను నిస్వార్థంగా ప్రపంచానికంతటికీ వెలుగునిస్తున్నాడు. ఆ పేరు పెట్టుకున్నందుకు, ఒక అభాగ్యురాలికి జీవితానికి వెలుగునిస్తున్నావు ఏమీ ఆశించకుండా. నీ పేరును సార్థకం చేసుకున్నావురా. ఎందరెందరో సునామీ బాధితులకు గోరంతదానం చేసికూడా కొండంత ప్రచారం చేసుకుంటున్నారు. కానీ నువ్వు నీ జీవితాన్నే త్యాగం చేసికూడా నిండుకుండలా తొణక్కుండా ఉన్నావు. మీ పెళ్ళి దగ్గరుండి నేనే జరిపిస్తాను. నేనే గొప్పపని చేయకపోయినా, ఇంత సహృదయం కలవాడు నా స్నేహితుడయినందుకు గర్విస్తున్నాను. **నీ ఔదార్యానికీ, నీ త్యాగనిరతికీ "హ్యాట్సాఫ్ రవీ హ్యాట్సాఫ్".**

ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో రచనలకు
ఆహ్వానం

జోక్స్, కార్టూన్లు

మీ క్లాస్‌రూమ్‌లో, పనిచేసే ఆఫీసుల్లో, మీరు పాల్గొన్న ఫంక్షన్లలో, రోజువారీ సంభాషణల్లో చోటుచేసుకున్న హాస్య సంఘటనలు, పేలిన జోక్స్ రాసి పంపండి. మీరు కార్టూన్‌లు కూడా గీయగలిగితే వాటినీ పంపండి.

వంటలూ-వంటకాలు

మీరు రకరకాల రుచుల్లో అనేక వంటల ప్రయోగాలు చేస్తుంటారు కదా! అలాంటి వంటకాల గురించి, ఫ్యాన్సీ వంటకాల గురించి రాసి పంపండి.

కథ

సమకాలీన సామాజిక కథావస్తువులతో కూడిన కథలు పంపవచ్చు. అయితే ప్రింట్‌లో ఒక పేజీకి మించరాదు. కథను ఎడిట్ చేసే, తగ్గించే అవకాశాన్ని , రచనకు చెందిన హామీని ఇవ్వాలి.

కాలేజీ కబుర్లు

యువతీయువకులు తమ కాలేజీ కాంపస్‌లో, క్లాస్‌రూమ్‌లో, మీ మీ స్నేహాల మధ్య మీ అనుభవాలను పాఠకులతో పంచుకోండి. క్లుప్తంగా, ఒక అరఠావుకి మించకుండా రాసి పంపండి.

చారిత్రక గ్రామాలు

మన దేశం తరతరాలుగా గ్రామీణ నేపథ్యం కలది. కొన్ని గ్రామాలకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉంది. అలాంటి గ్రామాలు గురించి అరఠావు మించని రచనలు, ఫొటోలు పంపండి. ప్రచురిస్తాం.

పంపవలసిన అడ్రస్సు:
ఎడిటర్, ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి(దినపత్రిక),
రోడ్ నెం.1,అశోకనగర్,
హైదరాబాద్ - 500 020

-ఎడిటర్, ప్రజాశక్తి

వరం



కొమ్మాలపాటి సాహిల్

అనగనగా ఒక చీమ. ఎర్రగా, చిన్నగా భలేగా వుంటుందిలే. దాని కళ్లు గుండ్రంగా, పెద్దగా అందంగా వుంటాయి. కానీ దానికి మాత్రం చీమలు మినహా వేరే నేస్తాలే లేరు. ఎప్పుడు చూసినా చీమలతోనే ఆడుకోవాలంటే... దానికి పాపం బాధగా వుండేది. పెద్ద పెద్ద జంతువులతో ఎంచక్కా ఆడుకోవాలని దాని ఆశ. కానీ ఒక్కనాడుకూడా ఏ ఒక్కటీ దానితో స్నేహం చెయ్యలేదు. పైగో గేలి చేసేవి. 'నీతో స్నేహం ఏంటి? గాలి కొడితే కొట్టుకుపోతావు. స్నేహమైనా, వైరమైనా సమానమైన వారిమధ్యే వుండాలి. నువ్వు ఒట్టి అర్భకురాలివి. స్నేహానికి మరెవరినైనా వెతుక్కో ఫో అనేవి.

అలాంటి మాటలు వినీ వినీ చీమ తెగ బాధపడిపోయేది. వాటన్నిటికంటే తాను శక్తివంతురాలిని కావాలన్న కోరిక దానిలో బలంగా నాటుకుంది. అందుకోసం ఏదో ఒకటి చేయాలనుకుంది. బాగా ఆలోచిస్తుండగా దానికి ఒక ముని కనిపించాడు. ఆయన కళ్లు మూసుకుని కూర్చుని ధ్యానం చేసుకుంటున్నాడు. ఆయనను చూడగానే చీమకు మంచి ఉపాయం తట్టింది. సృష్టికర్త బ్రహ్మ అంటారుకదా. ఆయనకు తపస్సు చేస్తే తన కోరిక తీరుతుందనుకుంది.

వెంటనే ఒక కమండలాన్ని, రుద్రాక్షమాలను సంపాదించింది. వాటిని తీసుకుని బాగా ఎత్తైన కొండమీదకు చేరింది. రుద్రాక్షమాలను తిప్పుతూ బ్రహ్మదేవుడిని జపిస్తూ తపస్సు ప్రారంభించింది. పచ్చిమంచినీళ్లు తాగకుండా, ఆహారమేమీ తీసుకోకుండా కఠోరమైన తపస్సు చేసింది.

చీమ తపస్సును చూసి బ్రహ్మదేవుడు మురిసిపోయాడు. 'ఆహా! ఈ చీమ చిన్నదైతేనేమి? ఎంత బాగా తపస్సు చేసింది? దాని కోరిక ఏంటో తెలుసుకుని తీర్చాలి' అనుకుంటూ చీమ ముందు ప్రత్యక్షమయ్యాడు.

బ్రహ్మదేవుడిని చూచి చీమ ఎంతో సంతోషించింది. తన కోరిక తీరే సమయం ఆసన్నమైందని ఆనందించింది. వెంటనే చేతులు జోడించి 'ఓ బ్రహ్మదేవా! నువ్వు సృష్టించిన ప్రాణికోటిలో నేనూ ఒకదాన్ని. చిన్నదాన్ని. నాకు ఓ కోరిక వుంది స్వామీ. దాన్ని తమరే తీర్చగలరు' అంది.

ఎంతో ప్రశాంతంగా, తియ్యగా, వినయంగా మాట్లాడుతున్న చీమను చూచి బ్రహ్మదేవుడు ముచ్చటపడ్డాడు. వెంటనే 'ఏంటి చీమా! నీ కోరిక?' అన్నాడు.

'ఏం లేదు స్వామీ. నేను కుట్టగానే చనిపోవాలి' అంది.

దానికి బ్రహ్మదేవుడు ఒక్క క్షణం ఆలోచించి చిరునవ్వుతో 'తథాస్తు' అన్నాడు.

ఇంకేముంది? 'బ్రహ్మదేవుడు నాకు వరం ఇచ్చేశాడు. ఇక నేను ఎవర్ని చూసి భయపడాల్సిన పనిలేదు. నన్ను చూసే అంతా దడుచుకోవాలి. పారిపోవాలి' అనుకుంటూ కొండ దిగసాగింది. ఇంక తనతో ఏనుగు, ఎలుగుబంటి, కోతి, పులి, సింహం, మొసలి ... వంటి పెద్ద పెద్ద జంతువులు కూడా స్నేహం చేస్తున్నట్టు ఊహల్లో తేలిపోసాగింది.

ఇంతలో దానికి పెద్ద అనుమానం వచ్చింది. 'అసలు బ్రహ్మదేవుడు వరం ఇవ్వడం నిజమేనా!' అని. తక్షణమే పరీక్షించాలనుకుంది. ఈలోగా అటుగా ఓ మనిషి వెళుతూ కనిపించాడు. వెంటనే అతని కాలిమీదకు ఎక్కి కుట్టింది. అంతే... అతను చీమను చేత్తో నలిపేశాడు. కాళ్లు, చేతులు, తల... ఊడిపోయి గిలగిలా కొట్టుకుని ప్రాణాలు విడిచింది చీమ.

* * *

నేస్తాలూ! చదివారుకదా 'వరం' కథ. పాపం చీమ ఏమని కోరుకుంది? ఎవరినైతే తను కుట్టిందో వారు వెంటనే చనిపోవాలని అనుకుంది. అందుకే కుట్టగానే చనిపోయేట్టుగా వరం అడిగింది. కానీ బ్రహ్మదేవుడేం చేశాడు? కుట్టగానే చీమ చనిపోయేట్టుగా తథాస్తు అన్నాడు. 'కుట్టగానే చనిపోవాలి' అన్న మాటను చీమ, బ్రహ్మదేవుడు ఎవరికి అనుకూలంగా వారు అన్వయించుకున్నారు. దాంతో పాపం చీమ కుట్టగానే చనిపోయింది. అలా కాకుండా 'నేను కుట్టినవాళ్లు వెంటనే చనిపోవాలి' అని అడిగినట్టయితే చీమ కోరిక తీరేది.

దీన్నిబట్టి మీకు ఏం అర్థమైంది? మనం ఏం చెప్పదలచుకున్నాకూడా ఎవరు, ఏమిటి, ఎక్కడ, ఎందుకు, ఎలా?... అన్న విషయాలు స్పష్టంగా అర్థమయ్యేలా మాట్లాడాలి. సరేనా!



చిన్నారి చిత్రకారులు

ఎం.అవినాష్, 7వ తరగతి, శ్రీ సరస్వతీ విద్యాలయం, కంచరాం.



వి.రాజా వంశీధర్, 7వ తరగతి, సౌమ్య, 5వ తరగతి, ఈమని.

వై.మహేష్, 9వ తరగతి, ఆత్మకూర్, నల్గొండ.



ఎందుకని?

మూడు దోమలు మాంచి ఆకలిమీద వున్నాయి. ఇకనేం ... మూడూ కలిసి ఆహారంకోసం వేటకు బయలుదేరాయి. మాంచి దిట్టంగా వున్న ఓ వ్యక్తి కనిపించాడు వాటికి.

ఇంకేం... మూడూ ఒక ఒప్పందానికి వచ్చాయి. ఒకరి తర్వాత ఒకరు అతని మీద వాలి రక్తం పీల్చుకోవాలనుకున్నాయి.

ఒకటి వెళ్లి 20 సెకండ్లపాటు రక్తం పీల్చుకుని వచ్చేసింది. మరొకటి వెళ్లి మనిషిమీద వాలి 30 సెకండ్లపాటు రక్తం తాగి వచ్చేసింది. ఇక చివరిగా మూడోది వెళ్లి ఆ వ్యక్తి మీద వాలింది. అక్కడే ఒక నిముషం పాటు వుంది. కానీ... రక్తం తాగలేదు. ఎందుకని?

బాగా ఆలోచించుకుని సమాధానం చెప్పండి. తెలీకపోతే మా జవాబు చూడండే.

అబ్బాయిలు ఎందరు?

చిన్నారులూ... మొన్న వేసవి సెలవుల్లో సైకిల్ తొక్కడం నేర్చుకున్నారా మీరు? అవునా! బాగా వచ్చేసిందా? వెరీగుడ్. మరైతే మిమ్మల్ని సైకిల్ తొక్కే అబ్బాయిలకు సంబంధించిన ప్రశ్న ఒకటి అడుగుతాం. దానికి సమాధానం చెప్పగలరేమో చూడండి.

మీలాగే కొందరు అబ్బాయిలు సైకిల్ నేర్చుకుందామనుకున్నారు. వెంటనే ఇంట్లో గొడవచేసి సైకిళ్లు అద్దెకు తెచ్చుకున్నారు. అందరూ కలిసి సైకిళ్లమీద బయలుదేరారు. ఒక అబ్బాయి ముందు నలుగురు అబ్బాయిలు వున్నారు. అలాగే ఒక అబ్బాయి వెనుక నలుగురు అబ్బాయిలు, మధ్యలో ఒక అబ్బాయి వున్నారు. ఇంతకీ అసలు అబ్బాయిలు ఎందరు?

ఏంటి? అంతా తికమకగా వుందా? అదేంలేదు. మీరు ప్రశాంతంగా మళ్లీ మరోసారి చదవండి. సమాధానం ఏంటో ఇట్టే చెప్పేస్తారు.

ఎంత ఆలోచించినా తెలీకపోతే మాత్రం మా జవాబు చూడండే. ఆ తర్వాత మీ మిత్రులను కూడా ఈ ప్రశ్న అడగండే.

రెండు కావాలంటే...

హేయ్ ఈ వారం నుంచి మీతో అగ్గిపుల్లలతో మేజిక్స్ చేయిస్తాం. నిజ్జం. ఇక్కడ 9 చతురస్రాలున్నాయికదా. మీరు ఎనిమిదంటే ఎనిమిది అగ్గిపుల్లలను కదిలించి... రెండంటే రెండే చతురస్రాలు వుండేట్టు చెయ్యాలి. ఆ రెండూ ఒకదానినొకటి తాకకూడదని మరువకండే. మరి ప్రయత్నించండి.



5.6.05 కు సరైన సమాధానం రాసినవారు

బి.రత్నరాజు, 6వ తరగతి, ఫిరంగిపురం, గుంటూరు. ఎన్.సుజన్, బ్రాడీపేట్, గుంటూరు. ఎం.సాయికృష్ణ, 9వ తరగతి, శ్రీకాంత్ పబ్లిక్ స్కూల్, కాకినాడ. వలవల రవేష్, 3వ తరగతి, ఆర్.బి.సి.వంగూర్, మహబూబ్‌నగర్. వి.రాజా వంశీధర్, 8వ తరగతి, వి.సౌమ్య, 6వ తరగతి, ఈమని. ఎం.అలేఖ్య, 5వ తరగతి, ప్రతిభా పబ్లిక్ స్కూల్, లింగాల, కల్లూరు, ఖమ్మం. జొన్నలగడ్డ సాయి మనోహర్, 7వ తరగతి, బల్లెపల్లి, అర్బన్, ఖమ్మం. బి.రత్నకుమార్, 4వ తరగతి; ఫిరంగిపురం, గుంటూరు. యు.యు.బాబునరేంద్రప్రసాద్, 8వ తరగతి, డి.రిహానాభాను, 10వ తరగతి, పి.విజయమాధవి, కె.సులోచన, బి.గౌతమి, ఎం.షబ్బీర్ హుస్సేన్, యుఎండి నాసిర్, కె.ఎం.యాసీన్, కె.మాలిక్ బాషా, కె.మజార్‌హుస్సేన్, టిఎండి నాసిర్, యు.భీమలింగ, యు.రాజశేఖర్, జి.సునందపవన్, ఎం.తిమ్మప్ప, బి.రవితేజయాదవ్, బి.రవి, యు.ఈరన్న, కె.విజయ్‌కుమార్, ఎం.అనుదీవ్, యుఎం.అనిల్, వి.మంజునాథ్, బి.శ్రీనివాసులు, యు.ఎస్.అనిల్, ఎం.రమేష్, ఎం.అమరేష్, ఎన్.శ్రీలేఖ, జి.రేవతి, బి.సుధారాణి, యు.దీప్తి, ఎం.తాయి లక్ష్మి బి.ఈరమ్మ, కె.షంషాద్, ఎ.నుమలత, ఎన్.స్రవంతి, యు.ఉషారాణి, పి.నందిత, జి.నాగేష్, శ్రీవేణు విద్యాలయం, లక్ష్మీపేట, ఎమ్మిగనూరు.

వీరి వీరి గుమ్మడిపండు...

వీరి పేరేమి?

హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో చెప్పకోండి చూద్దాం. ఈయన మహాకవి. ఏంటి? జవాబు తెలిసిపోయిందా! చెప్పేస్తారా? మాకు వినిపించదుకానీ... కార్డుమీద రాసి పోస్ట్‌చేయండి. మీరు రాసిన సమాధానం సరైనదైతే మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. ఓకేనా. మా చిరునామా: వీరి వీరి గుమ్మడిపండు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

12.6.05 జవాబు
సునీల్‌దత్

తేడాలు కనుక్కోండి



హేయ్ నేస్తాలూ....! పైన ఇద్దరు పాపలు వున్నారుకదా. వారిని చూస్తుంటే చ్చటగా వుందికదూ. వారిద్దరూ మాంచి స్నేహితులు. ఇద్దరూ పక్క పక్క ఇళ్లల్లోనే ంటారు. ఇద్దరూ ఒకేలా బట్టలు వేసుకోవాలని, ఒకేలాంటి బొమ్మలతో ఆడుకోవాలని చ్చటపడుతుంటారు. ఓసారి అలాగే రెడీ అయ్యారు. ఇలా వారిని చూస్తుంటే ఒకేలా నిపిస్తారు. కానీ కొన్ని తేడాలు వున్నాయర్రా! నమ్మబుద్ధి కావడంలేదుకదూ. కానీ వున్నాయి. రుగాని పిల్లలిద్దరినీ పరిశీలనగా చూస్తే ఇట్టే తెలిసిపోతుంది.

రెండు బొమ్మలలోనూ ఒకే భాగాన్ని ఒకదాని తర్వాత ఒకటి చూడండి. తేడాలు టంతట అవే కనిపిస్తాయి. తర్వాత మా జవాబుల్లో చూడండి. ఓకేనా!

జవాబులు

ఎందుకని?

మూడో దోమ ఆ వ్యక్తి మీద వాలంగానే అతను ఒక్క దెబ్బ వేశాడు. అంతే చావుతప్పి కన్ను లొట్టబోయినట్టు... ఒక నిముషం పాటు అక్కడే విశ్రాంతి తీసుకుని ... ఎలాగోలా బయటపడింది దోమ. దాంతో పాపం దానికి మనిషి రక్తం పీల్చుకునే అవకాశమే దొరకలేదు. అదన్నమాట సంగతి.

అబ్బాయిలు ఎందరు?

ఐదుగురు.

తేడాలు కనుక్కోండి

పాప గౌను పైభాగం, కింది భాగం, చేతిలో బొమ్మ తోక, బూటు.

రెండు కావాలంటే..



చాలా సులభమర్రా! ఇదిగో ఇలా ఎంచక్కా లోపలున్న ఎనిమిది అగ్గిపుల్లలను తీసి పక్కనపెడితే సరి. రెండు చతురస్రాలు ప్రత్యక్షమౌతాయి.

"ఇష్క్ పర్ జోర్‌నహీ హై... యెలో అతీష్ గాలిబ్ జోలగాయే న లగే-బెర్-బుజాయే సబ్ నే" గుండె గొంతులోంచి జాలువారిన గజల్ గాలిలో తేలియాడింది. హార్మోని, తబలా వాయిద్యాల మధ్య మృదుమధురమైన గానం హృదయాలను తాకుతోంది. "ప్రేమ మీద ఎవరికీ అధికారంలేదు. ప్రేమను ఒకరు రగిలించలేరు. మరెవరు ఆర్పేయనూ లేరు." అర్థంతో మృదువైన ప్రేమగానం వీనులవిందు చేస్తోంది.

ఆకాశం చీకటి దుప్పటి కప్పతోంది.

నక్షత్రాలు చిన్నపాటి వెలుగుల్ని విరజిమ్ముతున్నాయి. వాటికి పోటీగా చుట్టు విద్యుత్ దీపాలతో ప్రాంగణమంతా సంగీత ప్రియులతో నిండిపోయింది.

చిన్న వేదిక.

వేదికపై మాలా బరారియా కూర్చుంది.

గజల్ గాయని

పొత్తూరి రాజేంద్రప్రసాద్‌వర్మ

ఆమె

ముందు హార్మోనియం పెట్టి ఉంది. వేదిక ముందు గజల్ ప్రేమికులు ఆసక్తితో చూస్తున్నారు జంటనగరాల్లో గజల్‌ప్రేమికుల కోసం రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాలు, పర్యాటకశాఖలు ఏర్పాటుచేసిన కార్యక్రమం.

గజల్ గాయనిగా ప్రసిద్ధి చెందిన మాలా బరారియా కార్యక్రమం అని తెలియడంతో ఎంతోమంది ప్రత్యేకంగా విచ్చేశారు.

సాయంత్రం ఆరుగంటలకు మొదలైంది.

ఒకొక్క గజల్‌ను ఆమె ఆలాపిస్తుంటే మనసులు పులకించిపోతున్నాయి. ఆనందం మనసుల్లో పూలజల్లులను కురిపిస్తోంది. ఆలకిస్తున్నవారి కళ్లు వేదికపై వున్నాయి. గాలిలోంచి వచ్చే సంగీత పరిమళం చెవులమ తాకుతుంటే వారి ఆలోచనలు ఎక్కడెక్కడో విహరిస్తున్నాయి.

చిన్నగా మొదలైన గజల్ గీతం స్వరంలోంచి వేణువులో విహరించే నాదంలా బైటికి వచ్చి విరహాన్ని రగిలిస్తూ ఉంటుంది. బరారియా తాను అనుభూతి చెందినట్లు పదాలు పలికిస్తుంటే ప్రేక్షకులు తన్మయత్వంలో ఉన్మత్తులవుతున్నారు.

మధ్యమధ్య నిర్వాహకులు చిన్న చిన్న ప్రకటనలు చేస్తున్నారు.

గజల్ ఆకట్టుకోవడం సంగీతం, సాహిత్యంతోపాటు గానం చేస్తున్న వ్యక్తి ప్రతిభపై ఆధారపడుతుంది. మాలా బరారియా స్వరంలో భాషకందని అదోలాంటి మత్తు, ఉర్దూపదాల మధురిమలను పలికిస్తుండగా శ్రోతలు పులకరించకుండా ఉండలేకపోతున్నారు.

ఒకదాని వెంట మరొక గజల్ ఆలపిస్తుంటే ప్రేక్షకులు కేరింతలు కొడుతున్నారు. చాలామందికి ఉర్దూలో వినిపిస్తున్న గజల్ అర్థం కాకపోయినా అదోలాంటి ఆర్తి మనసును కమ్ముకుంటోంది. ప్రేమను, విరహాన్ని అమృతంలో ముంచి మల్లెదండలు, గులాబీచెండుల్లా ప్రేక్షకులవైపు విసిరేస్తున్న బరారియా గజల్సు ఆనందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

కుతుబ్‌షాహీ సమాధులు మౌనంగా చూస్తున్నాయి.

"నాన్నా! ఈ గజల్సు వదిలి వెళ్ళాలని లేదు. అర్థం కాకపోయినా ఎంతో బాగున్నాయి. ఇంకా వినాలని ఉంది" పద్మావతి చెప్పింది.

కూతురు మాటలకు రాఘవ ఈ లోకంలోకి వచ్చాడు.

గంట నుంచి నిర్విరామంగా వినిపిస్తున్న గజల్సు హృదయాంతరాళంలో సవ్వడి చేస్తున్నాయి. "నీకు కార్యక్రమం నచ్చింది కదా? ప్రభుత్వ ప్రోగ్రాం అంటే చాలామంది బోర్ అంటారు. అయినా గజల్సు అనగానే ఎందుకో ఆసక్తి కలిగింది. ఎప్పుడూ సిన్మాలు, జూలు, పార్కులకు వెళ్లేకన్నా వెరైటీగా ఉంటుందని ఈ ప్రోగ్రాంకి తీసుకువచ్చాను!"

"పరీక్షలు అయిపోయిన తర్వాత ఖాళీగా ఉన్న నన్ను ఈ కార్యక్రమానికి తీసుకురావడం ఆనందంగా ఉంది. ఇక్కడి నుంచి ఇంటికి వెళ్లాలంటే కనీసం రెండుగంటలైనా పడుతుంది. రెండుమూడు బస్సులైనా మారాలి".

"కార్యక్రమం ముగింపుకు వచ్చేసింది... మాలా బరారియా ఎంతో చక్కగా పాడింది"

"నాన్నా ఆమెను కలుసుకుందామా?"

"ఎందుకు?"

"కంగ్రాచ్యులేషన్స్ చెబుదాం. నిజంగా అద్భుతంగా గానం చేసింది. ఈమె గజల్స్ వింటుంటే పాటల్ని వదిలేసి గజల్సు ప్రాక్టీసు చేయాలని అనిపిస్తోంది!" పద్మావతి అంది.

"ఆలస్యమైపోతోంది. ఇంటికి వెళిపోదాం అంటున్నావు!"

"పర్వాలేదు... ఆటోలో వెళదాం... ఎలాగైనా మాలాను కలుసుకుందాం!" పద్మావతి ధృడంగా చెప్పింది.

రాఘవ కూతురి ఉత్సాహం చూసి 'సరే' అన్నాడు.

అయితే మాలా బరారియాను కలుసుకోవడం కార్యక్రమం పూర్తయిన అరగంట తర్వాత తండ్రీ కూతుళ్ళకి సాధ్యమైంది.

మాలా కారు ఎక్కుతుండగా రాఘవ దగ్గరికి వచ్చి "మా అమ్మాయి పద్మావతి... మీ అభిమాని. మిమ్మల్ని కలుసుకోవాలని ఉండిపోయింది. మొన్నే టెన్త్ పరీక్షలు రాసింది!" హిందీలో పరిచయం చేశాడు.

మాలా వారిద్దరి వైపు ఆశ్యర్యంగా చూసింది.

"మీరు చాలా చాలా బాగా పాడారు. గజల్సు ఎప్పుడూ వినలేదు. ఇంత బాగుంటాయని తెలియదు. మీ గొంతులో వాటికి మరింత అందం వచ్చింది!" పద్మావతి నమస్కరిస్తూ చెప్పింది.

"థాంక్యూ బేబీ! నాకూ నీ వయసులోనే ఆసక్తి కలిగింది. చాలా గజల్సు నేర్చుకుని ప్రాక్టీసు చేశాను!"

పద్మావతి గబగబా తన బేగులోంచి చిన్న పుస్తకం తీసి "ఆటోగ్రాఫ్ ప్లీజ్!" అంది.

మాలా బరారియా సంతకం చేసింది. దానికింద తన చిరునామా, ఫోన్ నంబరు రాసింది.

"మీతో ఫోన్‌లో మాట్లాడవచ్చా?"

"ఓ ష్యూర్! తప్పకుండా!"

"మీ గురించి తెలుసుకోవాలని ఉంది. ఫోన్ చేస్తా..."

ఇంతలో పర్యాటకశాఖ అధికారులు అక్కడికి వచ్చారు. "రండి మేడం! కాస్త లేట్ అయింది!" అన్నాడు.

మాలా బరారియా చేతులు ఊపి కారులో కూర్చుంది.

కారు మెత్తగా ముందుకు కదిలింది.

పద్మావతి ఆవైపే చూస్తుండిపోయింది.

* * *

పంజాబ్ రాష్ట్రం లూధియానా సమీపంలో చిన్న పల్లెటూరిలో మాలా బరారియా జన్మించారు. చిన్నతనం నుంచి సంగీతం అంటే ఎంతో అభిమానాన్ని చూపించేవారు. హిందూస్థానీ, శాస్త్రీయ సంగీతాలను అభ్యాసం చేసింది. కాలేజీ స్థాయిలో జానపద సాహిత్యంపైన మక్కువ ఏర్పడి అనేక వందలాది జానపద గీతాలను నేర్చుకుంది. జానపద సాహిత్యంలో పంజాబ్‌కి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ సంగీతంలో ఎక్కువగా ప్రయోగాలు చేసినవారు చేస్తున్నవారు అందరూ పంజాబీలే.

పంజాబ్‌లో 'ముల్తానీ' అనే సాంప్రదాయం ఒకటి ఉంది. దాని ప్రకారం జానపద సాహిత్యాన్ని చిన్నతనం నుంచి నేర్చుకోవడం వల్ల ఆ సాహిత్యంలో ఉండే లలిత పదాలు సున్నితమైన భావాలు, స్వరాల్లో సిరులు బరారియా స్వంతమయ్యాయి.

తండ్రి అజిత్ బరారియాకి ఢిల్లీ బదిలీ అవడం. కళలకు కూడా రాజధానిగా ఉన్న ఢిల్లీ చేరడంతో మాలా బరారియాలో సంగీత సాహిత్యాలు వెల్లువెత్తాయి. అక్కడ ఎంతోమంది కళాకారుల్ని కలుసుకునే అవకాశం కలిగింది. హార్మోనియం, తబలా తన స్వరానికి ఎంత అవసరమో ఆమె తెలుసుకోవడంతో అందుకు తగిన కృషిని ప్రారంభించింది.

ఆ సమయంలో గజల్‌పై ఆసక్తి కలిగింది.

సాధారణంగా గజల్సు పాడేవారు అందరూ మగవాళ్లే. ఆడవాళు ఈ గజల్సు పాడటంలో అంతగా ఉత్సాహం చూపించరు. దాదాపు ఇవన్నీ విరహగీతాలే కావడంతో పాడేటప్పుడు ప్రదర్శించవలసిన హావభావాలు, ఒళ్లు విరుపులు వంటివి పురుషులు మాదిరిగా స్త్రీలు చేయలేరన్నది ఒక వాదన.

రీటాగంగూలి, శుభాముద్గల్, హరిహరన్, బేగం అక్తర్, జగజిత్‌సింగ్, అంజద్ అలీఖాన్, పంకజ్ ఉధాన్, ముజఫర్ అలీ, ఖయ్యాం, నౌషద్, విశ్వమోహన్‌భట్ వంటి గజల్ గాయకులెందరో ఆమెకు స్ఫూర్తి అయ్యారు. వారు పాడిన అనేక గజల్సును ప్రాక్టీసు చేశారు. ఆ సమయంలో విఠల్‌రావు మాలా బరారియాకు గురువుగా లభించారు. పదిహేను సంవత్సరాలపాటు ఆయన వద్దే అనేక విషయాలను నేర్చుకున్నారు. ఈమె భర్తకు సంగీతం అంటే ఇష్టం. అత్తవారింటిలో అందరికీ గజల్స్ అంటే ప్రాణం. దీంతో ఈమె కృషికి అడ్డుకట్ట లేకుండా అయిపోయింది.

మొదటిసారి ఆమె గజల్ గాయనిగా వేదిక ఎక్కినప్పుడు కొంత భయపడింది. వందలాదిమంది గజల్ ప్రేమికుల ముందు పాడటం కష్టమవుతుందని ఆమె భావించింది.

ఆ సమయంలో గురువు ఉస్తాద్ విఠల్‌రావు ధైర్యాన్ని ఇచ్చారు.

వేదిక పక్కకు తీసుకువెళ్లి "గజల్‌కు శాస్త్రీయ సంగీత పునాదులు ఉండాలి. అవి నీకున్నాయి. లలిత సంగీతంలో కుదింపు తెలియాలి. జానపద సాహిత్య అధ్యయనం ద్వారా నువ్వు సాధించావు. గజల్‌లో సాహిత్య అర్థాన్ని తెలుసుకుని ఆ మేరకు రాగాన్ని ఎంపిక చేసుకుని సాధన చేయాలి. గజల్‌ను ముందు గాయకునిగా అనుభవించాలి. ఆ అనుభూతితో శ్రోతలకు గాఢానుభూతి అందించాలి. కొంతమంది వేదికపైన నటిస్తుంటారు. పాటలో లీనం కావాలే తప్ప పాటలో నటన చూపితే ప్రేక్షకులు హర్షించరు" మొదలైన విషయాలు చెప్పారు.

మాలా బరారియా ఈ విషయాలను గుర్తించుకున్నారు.

ఆ తర్వాత మరి యే ప్రదర్శనలో కూడా ఆమె వెనక్కి తిరిగి చూడలేదు. ప్రతి ప్రదర్శనకూ శ్రోతల ప్రశంసలనే అందుకున్నారు.

అలా ప్రదర్శనలు ఇస్తూనే ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి హిందుస్థానీ శాస్త్రీయ సంగీతంలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

ఆ తర్వాత హైదరాబాద్ దూరదర్శన్, ఆకాశవాణి, జీటీవి వంటి వాటిలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిఏటా ఏర్పాటు చేసే సంగీతోత్సవాల్లో మాలా బరారియా పాటకు ప్రత్యేక స్థానం ఉంది.

గజల్స్ రాయడంలో కూడా మాలా ఎంతో కృషి చేసింది. తను గానం చేసే గజల్సులో అత్యధికం తను రాసినవే. వాటితో బాటు ఫైజ్ అహమ్మద్ ఫైజ్, మీర్ తాకిమీర్ అహ్మద్ ఫరాజ్, సయ్యద్ సాహిద్, జిగర్ మురాదాబాదీ, గులాం అలీ, షాజ్ తమక్‌నాథ్ వంటి కవులు రాసిన గజల్సు, ముషాయిరాలను మాలా ఆలాపిస్తుంటారు.

గజల్‌గాయనిగా ఎంతో ప్రసిద్ధిచెందారు.

* * *

అమెరికాలో హ్యూస్టన్ నగరం...

పద్మావతి అక్కడికి వచ్చి ఆరునెలలు అయింది.

పెళ్లి అయిన తర్వాత భర్త ఉద్యోగం అమెరికా కావడంతో ఆమె కూడా పాస్‌పోర్టు, వీసా వంటి అన్ని లాంఛనాలు పూర్తి చేసుకుని హ్యూస్టన్ చేరింది. అక్కడ ఆరువందల హైదరాబాద్ కుటుంబాలు కలిసి ఏర్పాటు చేసుకున్న హైదరాబాద్ కల్చరల్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకుంది. అప్పుడప్పుడు ఆ కుటుంబాలు కలిసే సమయంలో పద్మావతి తను నేర్చుకున్న గజల్సు వినిపించేది. అక్కడి వారి సాధారణ కార్యక్రమాలకు భిన్నంగా ఉండటంతో అమెరికా ఆంధ్రులంతా ఆమెకు గజల్ పద్మావతి బిరుదు ప్రధానం చేశారు. ఆమె భర్త కూడా ఇంట్లో అలానే పిలుస్తుంటారు.

ఆ సమయంలో మాలా బరారియాకు అమెరికా నుంచి ఆహ్వానం అందింది. 2000 సంవత్సరం డిసెంబర్ నెలలో వారు ఏర్పాటు చేసుకున్న కార్యక్రమంలో గజల్స్ వినిపించాలి.

హైదరాబాద్ దక్కన్‌డే కార్యక్రమం జరిగిన సమయంలో హ్యూస్టన్‌లో మాలా బరారియా గజల్ విభావరిలో పాల్గొన్నారు. ఆమె ఆలపించిన గజల్సు విని అమెరికాలో హైదరాబాదీలు పులకించిపోయారు. గజల్ సామ్రాజ్యంలో విహరించినట్లయింది.

గజల్ పద్మావతి ద్వారా గజల్స్ గొప్పతనం తెలుసుకున్న వారు మాలా ఆలాపించిన గజల్సు విన్నతర్వాత వాటికి అంత మహత్తర శక్తి ఉంటుందని తెలుసుకున్నారు.

అక్కడివారందరూ ఘన సన్మానం చేశారు.

సాంస్కృతిక రాయబారిగా బిరుదు ప్రధానం చేసి తమ దేశాన్ని పావనం చేసినందుకు కొనియాడారు.

నిర్వాహకురాలు జగజీత్‌కౌర్ ఆమె వద్దకు వచ్చి "మీ స్ఫూర్తితో ఇక్కడ హ్యూస్టన్‌లో గజల్ పద్మావతి మాకు అప్పుడప్పుడు గజల్సు వినిపిస్తుంది. మా తరుపున ఆమెకు మీరీ కానుక ఇవ్వాలి!" అని హార్మోనియం పెట్టెను ఇచ్చింది.

"గజల్ పద్మావతా?" మాలా బరారియా ఆశ్చర్యపోయింది.

ప్రేక్షకుల్లోంచి పద్మావతి వచ్చి నమస్కరించి హార్మోనియం పెట్టెను అందుకుని కిందకు వెళిపోయింది. మాలాకు ఆమె గుర్తు రావడం లేదు. సందిగ్ధంలో పడిపోయింది.

తర్వాత తన ఉపన్యాసం కొనసాగించింది. "గజల్ అంటే ప్రియురాలితో ప్రియుడు జరిపే రహస్య సంభాషణ. ఉలకని పలకని ప్రియురాలితో ఊసులాడటమే గజల్. సౌందర్యోపాసన, భావ వ్యక్తీకరణ గజల్. ఆనందం, బాధ, దుఃఖం, విరక్తి, విరహం అన్నీ గజల్. అందులో సందేహంలేదు. మంచి గజల్ రావాలంటే కవికి ప్రేమలోతులు తెలియాలి. ప్రేమ గాయాలు తగిలి ఉండాలి. విరహవేదనను స్వయంగా అనుభవించి ఉండాలి." వివరించింది.

ఆమె ఉపన్యాసం అక్కడి వారిని ఆకట్టుకుంది.

తర్వాత ఆమె ప్రయాణానికి సిద్ధపడుతున్న సమయంలో పద్మావతి కలుసుకుంది. "అయిదేళ్ల క్రితం హైదరాబాద్‌లో కుతుబ్‌షాహీ సమాధుల వద్ద మీ ప్రదర్శనలో కలుసుకున్నాను. మీరు ఆటోగ్రాఫ్ ఇచ్చారు. మీకు రెండుసార్లు ఫోన్ చేశాను కూడా. తర్వాత చదువు...పెళ్లి... అమెరికా రావడం అంతా తొందర తొందరగా జరిగిపోయింది" చెప్పింది.

పద్మావతి మాటలు విన్న తర్వాత మాలా బరారియాకు అంతా గుర్తుకువచ్చింది. "నిజంగా నీ కృషి గొప్పది" అని ప్రశంసించింది.

"మీరు కలిగించిన స్ఫూర్తితో గురువుగా మిమ్మల్నే మనసులో అనుకున్నాను. మీ పేరుతోనే గజల్స్ సాధన చేశాను. ఈ రోజు మీ చేతుల ద్వారా హార్మోనియం అందుకోవడం మరింత ఆనందదాయకం" ఆమె చెప్పుకుపోతోంది.

మాలాకు తనను ఆరాధిస్తున్న శిష్యురాలు ఉన్నతంగా కనిపించింది.

"ఈసారి మీరు ఈ గజల్ పాడండి. ప్రేయసి భావన ఆమె ప్రస్తావన మాకు మూలధనం... అదే మాకు వ్యాపారం ఈ అర్థంతో ఈ గజల్ గజల్ తత్వాన్నే వివరిస్తుంది!"

"ఏది వినిపించు!" మాలా అడిగింది.

పద్మావతి అందుకుంది. రాగయుక్తంగా

"కభీ ఖయాల్ కభీ జిక్రె-యార్ కర్తేహో

ఇసీ మతా అసె హమ్ రోజ్‌గార్ కర్తేహో"

ఔరా!

మరీ ఇంత ప్రభుభక్తియా...!!

వెనుకటి మన నెత్తిమీది ఎలికలైన బ్రిటీష్‌వారిలోని ఒకానొక అధికారి ఇష్ట శునకరాజం కాలధర్మం చెందింది. వారినే కాదు వారి కుక్కజనంబులకు కూడా సేవ చేసి తరించాలనుకున్న ఒకాయిన ఆ కుక్కకు సర్వవిధాల ఖర్మకాండలూ శాస్త్రోక్తంగా జరిపి, చక్కటి సమాధి నిర్మించాడు. క్రమం తప్పకుండా ఆ సమాధి దర్శనం, శునకాత్మ శాంతికై తగు సపర్యలు చేస్తుంటాడు. ఆయనతో పాటు ఆ ఊరి జనం కూడా "ఏమో... ఏ పుట్టలో ఏ పాముందో...ఓ దణ్ణం పెట్టేస్తే పోలా" అనే థీయరీలో కానిచ్చేస్తున్నారు. అక్కడవరకూ బాగానే ఉంది అని సరిపెట్టుకోవచ్చు. కానీ సాక్షాత్తు మధ్యప్రదేశ్‌లోని ఒక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ శ్వేతజాతీయుడి ఇంటి కుక్కేశ్వరరావు నిలువెత్తు ఫొటోకి ధూపదీపనైవేద్యంబులు, టెంకాయ విచ్ఛేదనంబులు, కొబ్బరి పటికబెల్లం పలహారంబులు ఇత్యాది పూజాకార్యంబులు ఇప్పటికీ జరగడమేంటీ...ఔరా!

దున్నపోతంటే మాటలా...!?

ఇదివరకటిలా "పోరా దున్నపోతు వెధవా" అనో, "దున్నపోతులా తిరక్కపోతే..." అని ఎవరన్నా తిట్టుపదాలకు దున్నపోతులను, వాటి నామధేయలను గానీ ప్రయోగించారో... మన పంజాబన్నయ్యలు చూస్తూ, వింటూ ఊర్కోరని మనవి. ఇటీవల పంజాబీ మహిషంబులకు ఎక్కడలేని అంతర్జాతీయ గిరాకీ వచ్చిపడింది. గతంలో వలే ఎద్దుల్నీ, ఆవులు-గేదెలనూ అవెంత రంకెలు వేస్తున్నా లారీలు ఎక్కించి, అక్కణ్నుంచి ఏ విమానంలోనో పలుపుతాడుతో కట్టేసి ఆకాశయానాన తరలించే తలనొప్పి కూడా తప్పిపోయింది కదా! వాటి బదులు మేలుజాతి వృషభేశ్వరరావుల వీర్యకణాల ఎగుమతి చేసే సౌలభ్యం ఏర్పాటుచేసుకుంటున్నారు. ఆ వీలు ఉందని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎప్పుడైతే చెప్పిందో పంజాబ్‌లోని రోపూర్, పాటియాలా, కపూర్తలా, నాభా లాంటి ముఖ్యపట్టణాల్లో, "మీ ఎద్దేశ్వరరావుల పునరుత్పత్తి శక్తిని మా కంపెనీ ప్యాకేజీల్లో విదేశాలకు ఎగుమతి చేయండి. డాలర్లో, రూబుల్లో, పౌండ్లో తెగ సంపాదించుకోండి" అని బోర్డులు వెలిశాయి. అంతగా వాటి విలువ పెరిగింది. అందుకే ఇదివరకటిలా "ఒరేయ్ మకర దున్నపోతూ..." అని మీరు తిట్టారనుకుంటే ఆవతలివాడు కాంప్లిమెంటనుకుని సంతోషపడిపోతాడు మరి!

ఢిల్లీకోతిని కోతితోనే...!

కేంద్ర మానవ వనరుల శాఖామాత్యులు ఎమ్ ఏ ఏ ఫాతిమీగారింట కార్యాలయంలో కోతుల బీభత్సం కాస్తంత శృతిమించి మంత్రివర్యుల తలనొప్పికి కారణమయింది. ఈ కోతుల తీరు చూస్తుంటే మర్కటాల నిరసనోద్యమంలాగా కనబడుతోందిట! మంత్రిగారి ఆఫీసులోకి జొరబడి ఫైళ్ళు చించాయిట. పూలకుండీల్లోని చెట్లను పీకి చెల్లాచెదురుగా విరజిమ్మాయిట. కరెంటు బల్బులను పగులగొట్టి కిచకిచమంటున్నాయిట. ఈ కోతిచేష్టలు భరించలేక మానవ వనరుల శాఖ అధికారులు ఒక కోతిని ఎప్పాయింట్ చేసుకున్నారు. దానితోపాటు ఓ కోతుల వేటగాడిని కూడా చేర్చుకున్నారు. కోతుల్ని పట్టి బోనులో అరెస్టు చేసే డ్యూటీ కోతికి వేసినట్టున్నారు. మానవ వనరుల శాఖవారు మానవేతర వనరుకి పూర్వ మానవరూపానికి పనిపెట్టారు మరి!

“చైతన్యం... (రైతు) చైతన్యం”

రుక్మిణి

“మన రైతులందరు బాగుపడడానికి ఇన్నాండ్లకు నాకో మంచి ఆలోచన వచ్చింది. గదే ఇపుడు రాష్ట్రంల మన ముఖ్యమంత్రి జరూరుగ అమలు జేస్తండు. నాకది నచ్చింది. వాన్దెబ్బకు పూరా, సాలిం రైతుల జిందగీలు మారిపోతయి. అందరు ఖుషామత్‌గ... ఖుషీగ బతుకుతరు. గిన్నేండ్ల సంది గవికూడ యెవ్వలికి తట్టకపాయె’’ రాజారెడ్డి నులోచనాలను సవరదీసుకుంట అన్నడు.

అక్కడ కూకున్న జక్కులోడు, మల్లేషు, గోవిందు, జంగలి వెంకన్న అందరు నోళ్ళు వెళ్ళబెట్టింఢ్రు. గిన్ని దినాల్నుండి గదేందో తమ మట్టి బుర్రలకు తట్టనందుకు తిట్టుకున్నరు. అందరిలో గదోరకమైన ‘ఆశ’ మొలిచింది. రాజారెడ్డి బాగ సదుకున్నోడు. ఏదైన మన మంచికే చెప్తడు. గదేందో పూరా ఇంటెగాని, మతలబేందో తెల్వదనుకుని ఇంటానికి సిద్ధమయింఢ్రు.

“ఏందె రాజన్న... గదేందో జర చెప్పరాదె!” జక్కులోడు ఆత్రంగ అడిగె.

“గిది ఒక మంత్రం వంటిది. అనలు ప్రపంచం దినాందినాం మారిపోతంది. కొత్త కొత్త ఆలోచనలు వస్తన్నయి. వాటన్నిటిని మనం సూడటంలే. వాట్ని మనం బేఖాతరు చేస్తన్నం! గందుకే గీ మంత్రం పూరా మన రైతుల్ని బాగుచేస్తది” అని రాజరెడ్డి గొంతు సవరిచ్చుకున్నడు.

రైతులందరు ముంగాళ్ళ మీదకూకుని ఆత్రంగ వింటున్నరు. “వినుంఢ్రి-ముందు మన రైతులందరు ‘చైతన్యం’ పొందాలె! చైతన్యవంతులు కావాలె!” అనిండు.

‘‘వార్ని...గది యాడ దొరుకుద్దో జర చెప్పరాదుంఢ్రి. నేను తెలుసుకుంటె కిలోల లెక్కన అమ్ముతరా... కింటాల్ సొప్పున ఇస్తరా? జరచెప్తె నా బర్రెను అమ్మయినా కొనుక్కుంట!” జంగిలి వెంకన్న ఆదరబాదరాగా అనిండు.

రాజరెడ్డి వానివంక జాలిగజూసిండు. “మరిగదే... గదే... మీ ఆలోచనంత గాడనే వుంది. ధుత్! మీరు గట్ల ‘చైతన్యం’ పొంది బాగుపడాల్ననే మన ముఖ్యమంత్రిగారు రైతు చైతన్యం సభలుపెడుతంది. మీరేమో ఇంకా మట్టి పిసుక్కుంట కూలవడితిరి. రైతులు చైతన్యం పొందితే గీ దరిద్రం లేచిపోతది!”

“రాజన్నా... నేను గా చైతన్యం సభలకు హాజరయిన” గోవిందు చేయెత్తి నిలబడిండు. అందరు వానివంక భయం భయంగ సూడవట్టిరి.

“గదీమాట! వాడిపుడు బాగా చైతన్యం పొందిన రైతు. ఏందిరా గోవిందూ... పొందినవా? లేదా?” రెడ్డి అడిగిండు. అందరు వాడి చినిగిన పంచెవంక, అతుకులు, మాసిన బనీను వంక సూడవట్టిరి.

“సరె... ఏం చైతన్యం పొందినవో జర వీండ్లకు చెప్పు!” రెడ్డి అన్నడు.

“అబ్బో... గాడికి శానమంది అచ్చింఢ్రు. ముఖ్యమంత్రి నాగలి భుజాన పెట్టుకునీ...

“భుజాన పెట్టుకుని ఎట్ల దున్నితరహ!” జంగిలోడు గాబరాగా అన్నడు.

“ధుత్... నీయవ్వ వినె! దాంట్లె రైతులకు బాగ తెలివి పాఠాలు చెప్పిరి. నీళ్ళను జాగర్తగ

వాడుకోవాల్ననీ... ఇతనాలు మంచివే ఏరుకుని పైరు ఏసుకోవాల్ననీ...ఎరువులు గూడ జర కల్తీలేనివి తెచ్చుకోమని కూడ చెప్పింఢ్రు...”

“సంబడం! కల్తీ ఇతనాలు వరంగల్‌లో అమ్మింఢ్రా! అందరు రైతులు దివాళ తీసింఢ్రా? సర్కారు వాండ్లకు ఎంత నష్టం వచ్చిందో జర తెలుపంఢ్రని ఆఫీసర్లను అడిగితే గా ఆఫీసర్లు అసలంకెల్ని దిద్ది ఇత్తనం కంపెనీలతోని కుమ్మక్కులు రిపోటు పంపిచ్చింఢ్రు. గా విషయం బయటపడి ఆర్నెల్లయినా అతీగతి లేదాయె!” జక్కులోడు ధుమ ధుమలాడి పోయిండు.

“గది...గదే చైతన్యం. వారుగిట్ల ధుమధుమలాడాల్నని చెప్పింఢ్రా”? గోవిందం అన్నడు.

‘‘ఇంకా... ఇంకా?’’ రాజారెడ్డి ప్రోత్సహిచ్చిండు.

‘‘ఏవుంది... మంచి అన్నం పాకెట్లిచ్చింఢ్రు. కడుపునిండ తిన్నం. సేద్యానికి నీళ్ళులేవని గోల పెట్టబోతే, పోలీసులు గోలొద్దు అని సైగలు చేసింఢ్రు.

“సర్సరె... ఇంకా” రెడ్డి ఎగదోసిండు.

“భూవిని బాగ దున్నుకోమని చెప్పింఢ్రు. మంచిమంచి వనిముట్లు వాడమని చెప్పింఢ్రు. ట్రాక్టర్లు తెచ్చుకోమన్నరు. బ్యాంకులు లచ్చలు లచ్చలు పెట్టుబడులిస్తయనీ చెప్పింఢ్రు. రసాయనిక ఎరువులు వాడద్దట. వర్మో... కర్మో, కంపోస్టు ఎరువులు వాడాల్నట... ప్రతిఏట ఒకే పంట గాకుంట మార్కెట్ల గిరాకీ వున్న పంటేసుకోమన్నరు. పైసలు బాగోస్తయట!”

“గదేనా చైతన్యమంటే?” జక్కులోడు మండి పడ్డడు.

“అబ్బో... ఇంక శానుంది. కరంటు బిల్లుల్లేవు గద... బాగనీళ్ళు పెట్టుకోమన్నరు.”

‘‘అరెనీ... నీకు బోరే పడదాయె. చెర్వులనీళ్ళు లేవాయె. మరింగ నేను ఎట్ల ‘చైతన్యం’ పొందాలె?’’ మల్లేషం రుసరుసలాడిండు.

“నీ ఇష్టం. అక్కడ పైవాడి దయ అని కూడ అన్నరు. ఇత్తనాలు యాడ బడితె ఆడ కొనద్దన్నరు...

యాద్గిరి బీడిఅవతలకు విసిరేసి అక్కడికి వచ్చిండు! తలకాయకు గుడ్డా, కండ్లకు జోడిలు పెట్టుకోమన్లే... గదేరా చైతన్యమంటె! మన్లో చాలమందికి భూములే లేవాయె! అసలు తాగనీకె నీళ్ళు లేవాయె. గా ప్రాజెక్టులని వూరిస్తున్నరు. గవి ఎప్పటికి పూర్తయితయో ఎవ్వడు చెప్పకపాయె! ధు! మార్కెట్ల పత్తిని గవర్మెంటుకొనదాయె... మిర్చి ఏదిగూడ గంతేగద! రైతులందరివి చినిగిన బతుకులాయె. కంపెనీలకు ఇత్తనాలు లైసెన్సు లిస్తంఢ్రి. బ్యాంకోడు అప్పులివ్వడాయె! ఇంగ చైతన్యం గిట్ల మీటింగులు పెడితె వస్తాది. ఎట్లొస్తది? అవతల పైసలు పుట్టకపాయె... ఇంగ యాడిది చైతన్యం...!” అని తగులుకునే సరికి అక్కడన్నోళ్ళందరూ నోరెళ్ళ బెట్టింఢ్రు.

రాజరెడ్డి ఎపుడో సదురుకున్నడు.

డా॥ ఎన్. వెంకటరమణ, యం.డి.

మధుమేహం బాధితుల్లో తరచూ బ్లడ్ సుగర్ పరీక్ష అవసరమవుతుందని అందరికీ తెలిసిన విషయమే. రక్తంలో సుగర్ నార్మల్ రేంజిలోనే ఉన్నా నెలకొకసారి అయినా ఆ విషయాన్ని ధృవీకరించడానికైనా బ్లడ్ సుగర్ పరీక్ష తప్పనిసరి అవుతోంది. సాధారణ కెలోరీమెట్రిక్, ఆటోఎనలైజర్స్ వంటి బ్లడ్ సుగర్ పరీక్ష పద్ధతులు ఉన్నా, అవి ఫలితం చెప్పేందుకు కొంత సమయం వెచ్చించాల్సి వుంటుంది. అంతేకాక ఆ విధమైన పద్ధతులలోని పరీక్షలను, తప్పనిసరిగా లేబొరేటరీలలోనే చేయించుకోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితులలో బాధితులు, ల్యాబ్‌లతో సంబంధం లేకుండా స్వయంగా వారే సుగర్ పరీక్షించుకునే పద్ధతులు ఇటీవల కాలంలో అందుబాటులోకి వచ్చాయి. వాటిలో 'గ్లూకోస్టిక్స్' ద్వారా నిర్వహించే పరీక్షలు బహుళ ప్రాచుర్యంలోకి వచ్చాయి.





సొంతంగా బ్లడ్ సుగర్ పరీక్ష

ఈ గ్లూకోస్టిక్ పరీక్షలు, మొదట పేర్కొన్న పద్ధతులకంటే ప్రస్తుతం ఖరీదు ఎక్కువే అయినా అత్యవసర పరిస్థితులలో స్పాట్‌లో కొద్ది సెకనుల్లోనే బ్లడ్ షుగర్ శాతాన్ని తెలుసుకునేందుకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. అంతేకాక ఇంటి దగ్గర లేదా ఆఫీసులో ఎక్కడైనా, వైద్యునితో, ల్యాబ్‌టెక్నీషియన్‌తో, లేబొరేటరీతో సంబంధం లేకుండా స్వయంగా బ్లడ్‌సుగర్‌ను పరీక్షించుకునేందుకు, ఇన్సులిన్ వాడే వారిలో మోతాదును నిర్ణయించుకునేందుకు ఈ పరీక్షా పద్ధతులు ఎంతగానో దోహదపడుతున్నాయి. ఈ పరీక్ష కిట్‌లు నేడు అందుబాటులోకి వచ్చాయి. ఈ కిట్‌ను కొనుక్కోవడం ద్వారా బ్లడ్ సుగర్‌ను సెల్ఫ్ మోనిటరింగ్ చేసుకోవచ్చును. ఇది చాలా సులువైనపద్ధతి. ఈ కిట్‌లో బ్లడ్ గ్లూకోమీటర్, టెస్ట్ స్ట్రిప్‌లు, రక్తపు చుక్క (బ్లడ్‌శాంపుల్) తీసేందుకు పెన్‌లాన్సెట్ వంటివి వుంటాయి.



మెట్లు ఎక్కి దిగితే... రక్తపోటు, సుగర్‌లు అదుపు

నేడు బహుళ అంతస్థుల భవనాలు, అపార్ట్‌మెంట్‌లు సర్వసాధారణ మయిపోయాయి. కేవలం నగరాలలోగాక పట్టణాలలో సయితం అవి కనిపిస్తున్నాయి. అయితే వీటికి మెట్ల దారితోపాటు లిఫ్ట్‌లు కూడా అమర్చడం జరుగుతోంది. ఫలితంగా మెట్లు ఎక్కేవారు తగ్గిపోయి అంతా లిఫ్ట్‌లపైనే ఆధారపడుతున్నారు. శరీరం ఏమాత్రం కదల్చకుండా ఎంచక్కా లిఫ్ట్ స్విచ్‌లు నొక్కేసి వారి వారి ఫ్లోర్‌లకు వెళ్ళడం జరుగుతోంది. దానివల్ల శరీర బరువు పెరగడం, తర్వాత రక్తపోటు, సుగర్‌లకు గురికావడం ఎక్కువ మందిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికాలోని ఓ వైద్య సంస్థ లిఫ్ట్ వాడకుండా మెట్లు దారి వాడే వారిపై వివిధ పరిశోధనలు, పరిశీలనలు నిర్వహించింది. ఈ పరిశోధనా ఫలితాలు కొత్త విషయాలను ఏమీ కనుగొనకపోయినా, మెట్ల వాడేవారి ఆరోగ్యం మాత్రం, లిఫ్ట్‌లు వాడేవారితో పోల్చితే మెరుగుగా వుందట. రక్తపోటు కలిగిన వారు, సుగర్ కలిగినవారు, రెండూ కలిగినవారు మెట్లు ఎక్కి దిగడం వల్ల శరీరంలో అనేక కండరాలు చలనానికి కారణమవుతాయని ఈ చలనం ఎంతో కేలరీల శక్తిని హరింపచేస్తుందని తేలింది. ఫలితంగా శరీరంలోని పేరుకుపోయే క్రొవ్వు శాతంలో ఎంతో మంచి మార్పు కనిపించింది. అలానే మెట్లు దిగేటప్పుడు శరీరంలో కండరాలు అన్నీ సడలింపుకు గురి అయి ఆరోగ్యకర సంకోచవ్యాకోచాలకు అవకాశం కలుగుతోంది. అందువల్ల మెట్లు ఎక్కడం, దిగడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆ పరిశోధనలు స్పష్టం చేశాయి. అయితే ఇప్పటికీ గుండె జబ్బులున్న వారు మాత్రం ఎక్కువ ఫ్లోర్‌లు ఏక బిగిన మెట్లెక్కడం మంచిది కాదంటున్నారు.

బ్లడ్ సుగర్ పరీక్ష:

❂ గ్లూకోమీటర్‌లోకి టెస్ట్‌స్ట్రిప్‌ను పెట్టాలి. ఆటోమాటిక్‌గా గ్లూకోమీటర్ ఆన్ అవుతుంది.

❂ చేతి వేలిని శుభ్రంగా స్పిరిట్‌తో క్లీన్ చేసుకోవాలి. పెన్ లాన్సెట్‌ను వాడడం ద్వారా బ్లడ్ శాంపుల్‌ను సేకరించాలి. స్టెరిలైజ్ చేసిన నీడిల్‌తో కూడా బ్లడ్ శాంపుల్ సేకరించవచ్చు. అయితే లాన్సెట్ నీడిల్ చాలా సన్నగా, షార్ప్‌గా వుంటుంది. ప్రిక్ పరిమాణాన్ని నియంత్రించే అవకాశం కూడా ఇందులో వుంటుంది. కనుక నీడిల్ కంటే లాన్సెట్ సురక్షితమైనది.

❂ బ్లడ్ శాంపుల్‌ను వేలి నుంచి డైరెక్ట్‌గా టెస్ట్ స్ట్రిప్‌లో సూచించిన స్పాట్‌లో వేయాలి. (పరీక్షకు మూడు మైక్రోలీటర్ల బ్లడ్ సరిపోతుంది) స్ట్రిప్‌కు గల నేపిల్లరిసక్షన్ స్వభావం వల్ల రక్తం పీల్చబడుతుంది. 15 సెకనులలో బ్లడ్ సుగర్ గ్లూకోమీటర్ స్క్రీన్‌పై డిస్‌ప్లే అవుతుంది. ఈ విధంగా ఫంక్షన్ బ్లడ్ సుగర్‌ను సెల్ఫ్‌మోనిటర్ చేసుకోవచ్చును.

గ్లూకోమీటర్ పరీక్ష పద్ధతి లాభాలు-నష్టాలు:

ప్రస్తుతం గ్లూకోమీటర్ ఖరీదైనదనే చెప్పాలి. గ్లూకోమీటర్ మాత్రమేకాక, బ్లడ్ సుగర్ పరిమాణాన్ని తెలుసుకునేందుకు ఉపయోగించే టెస్ట్ స్ట్రిప్‌లు కూడా ఖరీదైనవిగానే వున్నాయి. లేబొరేటరీలలో పరీక్ష చేయించుకుంటే అయ్యే ఖర్చు కంటే ఎక్కువగానే ఖర్చు అవుతోంది. గ్లూకో మీటర్స్ ఖరీదు 5000-7500 దాకా ఆయా కంపెనీలను, టెక్నాలజీని బట్టి వుంటోంది. టెస్ట్‌స్ట్రిప్‌లు కూడా ఒక్కో స్ట్రిప్ రూ.20-30 వరకు వుంటోంది. గ్లూకోమీటర్స్ టెస్ట్‌స్ట్రిప్‌ల రేట్లు తగ్గిస్తే సామాన్యులకు ఈ పరీక్ష పద్ధతి చేరువ అవుతుంది. రక్తంలో అత్యధిక స్థాయిలోనూ, అత్యల్ప స్థాయిలోనూ బ్లడ్ సుగర్ లెవెల్ వున్నప్పుడు గ్లూకోమీటర్స్ వెరీహై లేదా వెరీ లో అని మాత్రమే సూచిస్తాయి. సుగర్ శాతాన్ని కచ్చితంగా తెలుపలేవు.

అంతేకాక వాతావరణంలోని డస్ట్, అంటే దుమ్ము, ధూళి, ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులు గ్లూకోమీటర్స్‌పై ప్రభావం చూపుతాయి. నిజానికి ఇవి చాలా సెన్సిటివ్ ఎలక్ట్రానిక్ పరికరాలు. బ్లడ్ సుగర్ ఫలితాలపై అవి ప్రభావం చూపవచ్చును. బ్లడ్‌సుగర్‌లో అసాధారణతలు తరచూ వస్తుంటే లేబొరేటరీలో పరీక్ష చేయించుకొని సుగర్ నిర్ధారణను ధృవీకరించుకోవడం మంచిది.

దంత సంరక్షణ

క్విజ్-12

నిర్వహణ: డా॥ కె.ఎల్.వి. ప్రసాద్, హన్మకొండ

1. *'హిమోఫీలియా' అనే రక్త సంబంధమైన వ్యాధి ఉన్నవాళ్ళు*
   - అ) పన్ను తీయించుకోకూడదు
   - ఆ) రక్తం సిద్ధం చేసుకొని పన్ను తీయించుకోవాలి
   - ఇ) ఎలాంటి పరీక్షలు లేకుండా పన్ను తీయించుకోవచ్చు
   - ఈ) మందులు సిద్ధం చేయించుకుని పన్ను తీయించుకోవచ్చు
2. *పన్నుతీయించుకునేముందు తప్పని పరీక్షలు:*
   - అ) రక్త పరీక్ష
   - ఆ) మూత్రపరీక్ష
   - ఇ) ఎక్స్‌రే పరీక్ష
   - ఈ) పై మూడు అవసరమే!
3. *'పంటినొప్పి'కి*
   - అ) స్వంత వైద్యం పనికిరాదు
   - ఆ) కౌంటర్ మందులు వాడకూడదు
   - ఇ) దంతవైద్యుల సలహా అవసరం
   - ఈ) పై మూడూ కరెక్టే!
4. *'పంటినొప్పి'కి ఒకేసారి అల్లోపతి, అయుర్వేదం, హోమియో, నేచురోపతి, యునాని వంటి వైద్య ప్రక్రియలు*
   - అ) మంచి ఫలితాలనిస్తాయి
   - ఆ) మంచిదికాదు
   - ఇ) ప్రయోగించవచ్చు
   - ఈ) అవసరమే!
5. *భోజనానికి-భోజనానికి మధ్య చిరుతిండ్లు*
   - అ) తినడం మంచిది
   - ఆ) తగ్గించడం మంచిది
   - ఇ) కొద్దిగా తినడం మంచిది
   - ఈ) అన్నీ కరక్ట్!
6. *పిల్లలు-చాక్లెట్లు...*
   - అ) తినవచ్చు
   - ఆ) తినకూడదు
   - ఇ) తిని నోరు పుక్కిలిస్తే మంచిది
   - ఈ) ఏదీ కరక్ట్‌కాదు!
7. *భోజనం చేసిన తరువాత 'టూత్‌పిక్స్' (పళ్ళు కుట్టుకునే సూది పుల్ల)*
   - అ) ఉపయోగించాలి
   - ఆ) ఉపయోగించకూడదు
   - ఇ) అప్పుడప్పుడు ఉపయోగించవచ్చు
   - ఈ) మాంసాహారం తిన్నప్పుడు ఉపయోగించవచ్చు.
8. *'డెంటల్ ఫ్లాస్' అనే సిల్కుదారంతో*
   - అ) పళ్ళమధ్య 'గార'ను శుభ్రం చేసుకోవచ్చు.
   - ఆ) పంటి మీద 'గార'ను శుభ్రం చేసుకోవచ్చు.
   - ఇ) చిగురును శుభ్రం చేసుకోవచ్చు
   - ఈ) పంటిని, చిగురును శుభ్రం చేసుకోవచ్చు.
9. *పళ్ళుతోముకున్న తరువాత చేతి వ్రేళ్ళతో నాలుకను గట్టిగా*
   - అ) గీయాలి
   - ఆ) గీక కూడదు
   - ఇ) సగం గీకవచ్చు
   - ఈ) అప్పుడప్పుడు గీకవచ్చు.
10. *పొగతాగే వారిలో 'అద్దచుట్ట' అలవాటు*
    - అ) మంచిది
    - ఆ) మంచిదికాదు
    - ఇ) ఏమీ చెప్పలేము
    - ఈ) కొంత వరకు మంచిది

జవాబులు:

1) ఆ 2) ఈ 3) ఈ 4) ఆ 5) ఆ
6) ఇ 7) ఆ 8) అ 9) ఆ 10) ఆ

పుస్తకపరిచయం



ప్రజల మనిషి(డా॥బాలకృష్ణయ్య సంస్మరణ సంచిక), ప్రచురణ:బాలకృష్ణయ్య మెమోరియల్ సొసైటీ, వనపర్తి, పేజీలు:143, సంపాదకత్వం: హెచ్ రమేష్‌బాబు, ప్రతులకు: మెమోరియల్ సొసైటీ, వనపర్తి-509 103, మహబూబ్‌నగర్‌జిల్లా

ప్రజల మనిషి ఈ డాక్టర్

ఓ పదేళ్ళు బాల్యం, పదేళ్ళు వృద్ధాప్యానికి మినహాయిస్తే మిగిలిన యాభైఏళ్ళూ వనపర్తి ప్రజల జీవితాలతో పెనవేసుకుపోయిన ప్రజాజీవి డా॥ బాలకృష్ణయ్య. ఆయన డాక్టర్, స్వాతంత్రసమర యోధుడు, నిజాంవ్యతిరేక కార్యకర్త, సమసమాజవాది ఇలా... బహుముఖ కోణాల మూర్తిమత్వంగల బాలకృష్ణయ్య గురించి సంస్మరణ సంచిక ఈ "ప్రజల మనిషి". ఫ్రీ లాన్స్ జర్నలిస్టు హెచ్ రమేష్‌బాబు సంపాదకత్వంలో వెలువడిన ఈ సావనీర్ ఒక నిండైన మనీషికి అంతే వినమ్రతతో కూడిన సంచికగా దీనిని పాఠకులు మనసారా గుర్తిస్తారు.

ప్రజల డాక్టర్లుగా తిరుగులేని విధంగా నిలబడినవారుగా చరిత్రకెక్కినవారు డాక్టర్ కోట్నీస్, సత్యపాల్, నార్మన్‌బెతూన్‌లు. ఈ డాక్టర్ బాలకృష్ణయ్య వారిని కేవలం అభిమానించలేదు, వారిని తూచ తప్పకుండా అనుసరించారు. అందుకే శ్రీమతి అంజనీ బాలకృష్ణ, "మూడు కిలోమీటర్ల పాటి దూరం వేళ్ళే కారు కనీసం ఏ ముప్పైసార్లో దారివెంట ప్రజలు చేయి ఎత్తితే ఆగడం, వారికి వైద్యపరీక్షలు చేయడం, ప్రిస్క్రిప్షన్ మీద మందులు రాస్తే...కాగితమేనా మందులివ్వవా అని ఎవరన్నా అడిగితే ఆ కాగితాన్ని తన వద్దే వుంచుకుని ఆ మర్నాడు తన డబ్బులతో మందులు కొని తెచ్చివ్వడం...." అని అంటారు. ఈ వర్ణనొక్కటి చాలు, ఆయన నిజమైన ప్రజల డాక్టరు అనడానికి. వనపర్తి, ఆ చుట్టుపక్కల జనం "డాక్టర్ సాబ్" అని గౌరవంగా, అంతకుమించి ఆప్యాయంగా పిలుచుకోవడంలోని గాఢత తెలుస్తుంది. అలాంటి డాక్టర్, ప్రజల మనిషిగా ఎంతటి ఉన్నతుడో కొలిచి, ఆయన నిలువెత్తు చిత్రాన్ని ప్రతీపేజీలో ఆవిష్కరించి సావనీరుగా రూపొందించారు. అలా చేయించినది కూడా వేరెవ్వరో కాదు...స్వయానా ఆయన కుమారుడు డా॥భూపేష్‌కుమార్ కుమార్తె డాక్టర్ జయంతీ. ఈ సంస్మరణ సంచికలో స్వాతంత్ర సమరయోధుల నుండి విప్లవ సిద్ధాంతానుయాయులు వరకూ తగిన వ్యక్తులు పలికిన నిరాజన అక్షరాలు వ్యాసాలుగా, అభిప్రాయాలుగా పొందుపరిచారు. తోటి స్వాతంత్ర యోధులు వి వేణయ్యగారు, నాలాగే ఉన్నావేంటీ అంటూ దగ్గరై, స్నేహితులై, వియ్యంకులైన వి బాలకృష్ణయ్య, మా ఇల్లు దక్కించిన డాక్టరంటూ సరోజాశ్రీశ్రీ తదితరుల నుండి ప్రజల డాక్టరు, ప్రజల నాయకుడు అంటూ వరవరరావు, కత్తిలాంటి బాలకృష్ణయ్య మొండికేసిన రోగాలకు శస్త్ర చికిత్సయ్యాడు అంటూ కొనియాడిన జ్వాలాముఖి వరకూ ఎందరో ఎంతో నిజాయితీతో, మరెంతో వినమ్రతతో ఆయనకు నివాళులు పలికారు. ఆ సందర్భంగా తమ జ్ఞాపకాలు, వాటిలోంచి ఆనాటి చారిత్రక కాలాల్లో బాలక్రిష్ణయ్య నిర్వహించిన ప్రజాసేవా కర్తవ్యాలను సాక్షాత్కరింపజేశారు. ఆయన అజాత శత్రువని ఒకరంటే, మానవతామూర్తి అని ఒకరు, ఆర్ద్రహృదయుడని, పేదల పెన్నిది అని, సిసలైన సోషలిస్టు అని, నిశ్శబ్దవిప్లవమనీ వెరశి ఆయనొక మహావ్యవస్థ అని మరికొందరంటారు ఈ సంచికలో. దాదాపు అయనింట్లో తన బాల్యపు రోజులు గడిపిన వినయ్‌కుమార్‌లాంటి వారికయితే తమ బాల్యస్మృతులలో విడదీయలేనంత గాఢంగా పెనవేసుకుపోయిన జ్ఞాపకాలలో బలమైన ముద్ర ఈ బాలకృష్ణయ్యగారు. ఆయనను పెదనాన్న అని పిలిచేంత గాఢానుబంధమంతటి దగ్గరగా వెళ్లిన వినయ్‌కుమార్, "ప్రత్యేకరాష్ట్ర ఆందోళనలో కొట్టుకుపోయిన ఆ తరుణంలో ఆయన సమైక్య రాష్ట్రం కోసం గట్టిగా నిబడటం మామూలు విషయం కాదు" అనంటారు. ప్రజలనెవరినైనా తనవారిగా స్వీకరించే విశాల హృదయుడు ఈ విశ్వం అంతా తనదిగానే భావిస్తాడు, తానూ విశ్వనరుడిగానే తలపోస్తాడు కదామరి!

ఓ చక్కటి వ్యక్తిత్వం గురించి చాలా చక్కటి పుస్తకంగా రూపొందించడంలో ఓ శ్రద్ధ మాత్రమే చాలదు. దీని సంపాదకత్వ బాధ్యత కష్టపడి, కాక ఇష్టపడి చేయడంవల్లే అది సాధ్యమైంది. హెచ్ రమేష్‌బాబుకు వివిధ రంగాల్లో ఉన్న వనపర్తి వాసులు సహాయ సహకారాలు అందించారు. అందరూ ఒక బృందంగా పనిచేశారు. ఆ విధంగా రచనల పరంగా, ఆ రచనల ఎంపికపరంగా, వాటన్నింటినీ సంకలీకరించిన తీరు పరంగా ఇది ఒక సమగ్ర సంస్మరణ నివాళి సంచిక.

-శంకర్

ఆధ్యాత్మిక ర "హా" స్యాలు

రాతియుగం నుంచి రాకెట్టు యుగం వరకు విస్తరించిన ఆధునికత నిన్నటిది. క్షణంలో మనుషుల మధ్యదూరాన్ని తగ్గించే సమాచార యుగం నేటిది. ఇంతటి అత్యాధునిక సమాజంలో నివసిస్తూ కూడా మూఢ నమ్మకాలతో శాస్త్రీయతకు దూరమై జీవన నడ(త)కను కొనసాగిస్తున్న వారు కోకొల్లలు. ఈ నేపథ్యంలో సమాజాన్ని పరిశీలిస్తూ, పరిశోధిస్తూ, ప్రగతికి ప్రతిబంధకమై ఘనీభవించిన ఛాందసంపై గమనశీల స్ఫూర్తితో వీక్షించి ఎన్నో అంశాలకు అక్షర రూపాన్నిచ్చి "ఆధ్యాత్మిక ర"హా"స్యాలు" వెల్లడించారు. ఆ మినీ కవితా సంపుటి రూపశిల్పి అశోక్‌కుమార్.

"మినీ కవిత ఆయుష్షు/మెరుపంత కాని అది ప్రసరిస్తుంది/కాలమంత"

అన్న సినారె మాటలకు ధీటుగా అశోక్‌కుమార్ కవిత్వం ఆయువు గలది. సంక్షిప్తత, శైలి, చమత్కారం, హాస్యం, కచ్చితత్వాన్ని పదునుగా చెప్పటం తన ప్రత్యేకత. ఆయన మార్క్సిజం భావాలు గల వ్యక్తి. ఆ భావాలు, శ్రీశ్రీ భావాలకు ప్రేరితుడై జీవితంలోని నిబద్ధత పాటించే అశోక్ 'కొబ్బరికాయ' శీర్షికతో వ్రాసిన కవితలో "కొబ్బరికాయ తనను రాయికేసి కొట్టినందుకు కన్నీరు కురిసినా రాతి బొమ్మలను తలచి కొలిచే నీ మూఢత్వానికి తెల్లగా పగలబడి నవ్వుతుంది" అంటారు.

క్లుప్తత, భావప్రకటన కోసం సాధ్యమైనంత అత్యల్ప సంఖ్యలో పదాలను తూచితూచి వాడి మినీ కవిత లక్షణాలను చమత్కారంతో కూడిన హాస్యాన్ని వ్యక్తీకరించడం విశేషం. 'తెల్లగా పగలబడి నవ్వుతుంది' అనడం కవి సృజనకు చక్కని నిదర్శనం.

పీడితులంటే ఆర్థికంగా అసమానతలకు గురయేవాళ్ళు. దళితులు ఆర్థిక స్థితిగతులతోపాటు వారి సాంఘిక, సాంస్కృతిక దుస్థితిని వాటి మూలాన్ని అవగాహన చేసుకుని వ్రాసిన కవిత **"అస్పృశ్యత"లో *ఇళ్ళలోను గుళ్ళలోను/ముట్టరాని మాలమగువ/ చేనుగట్టు కాడ ఊర్వసి/తనువు సలిపే ప్రేయసి/ ఆడసుఖం కోసం/అడవిమెకంలా ఉరికేవేళ/ కాకపోయిందిరా మాల"/ మేమిప్పుడు అంటరాని వాళ్లంకాదు మీరు అంటలేని వాళ్ళం!"*** అంటూ అంటరానితనాన్ని ప్రశ్నిస్తారు.

"ఆధ్యాత్మిక ర'హా' స్యాలు" 65 పేజీలున్న సంపుటి దీనిలో 50 మినీ కవితలున్నాయి. ఒక్కో కవిత ఒక్కో చాందస భావాన్ని తూర్పారబెట్టి అశోక్ కుమార్ అభ్యుదయాన్ని కైవసం చేసుకున్నారు. సాధారణంగా కవులు తమ కావ్యాన్ని కుటుంబంలోని పూర్వ బంధువులకో, ఆత్మీయులైన వారికో అంకితం చేయటం పరిపాటి. ఈ సంపుటికి వేమన ప్రేరణగా చెబుతూ మొదటి 2 పేజీలు మహాకవి వేమన పద్యాలను ప్రచురించి కావ్యాన్ని వేమనకు అంకితమివ్వడం కవి ప్రత్యేకతకు తార్కాణం.

- లంకే జనార్ధన్



ఆధ్యాత్మిక ర'హా'స్యాలు
అశోక్‌కుమార్
వెల: రూ.20/-
పేజీలు:63
ప్రతులకు: సింగమ్‌పల్లి అశోక్‌కుమార్ 305, ప్రగతి టవర్స్, విజయవాడ

అంపశయ్యనవీన్

టైమ్ గడవడం లేదు

"రోజూ మీకు టైమెలా గడుస్తుందండి"

"టైమ్ గడవటం నాకెప్పుడూ సమస్య కానే కాదు"

"అదేమిటి? మీరిప్పుడు ఉద్యోగవిరమణ చేశారుగదా"

"చేస్తే?"

"ఎప్పుడూ ఇంట్లోనే ఉంటారుగదా?"

"ఉంటే?"

"ఎప్పుడూ ఇంట్లోనే ఉంటే టైమెలా గడుస్తుందండి?"

"భూమి సూర్యుడి చుట్టు తిరుగుతున్నంత కాలం, చంద్రుడు భూమి చుట్టు తిరుగుతున్నంతకాలం టైమ్ గడవదన్న సమస్యేలేదు"

"అయ్యా! భూమి సూర్యుడిచుట్టు తిరగడం, చంద్రుడు భూమి చుట్టు తిరగడం లాంటి పెద్ద పెద్ద విషయాలను గూర్చి నేను మాట్లాడటం లేదు. రిటైరయినప్పట్నించి టైమ్ గడవక చస్తున్నాను. దీనికి మీరేమైన పరిష్కారమార్గం చూపిస్తారేమోనని మీ దగ్గరకొచ్చాను".

దేనికైనా పరిష్కారమార్గం తప్పనిసరిగా ఉంటుంది. రోజూ ఉదయం మీరు పక్కమీంచి లేచింది మొదలు మళ్ళీ రాత్రి పక్కమీదకు వెళ్ళేంత వరకు యేమేం చేస్తారో చెప్పండి"

"యేవేం చేస్తానో చెప్పడానికి పెద్దగా యేముందండి? ఉదయం ఆరు, ఆరున్నర మధ్యలో లేస్తాను. బ్రష్ చేసుకోగానే ఓ కప్పు టీయో, కాఫీయో కడుపులో పడకపోతే యేదో పోగొట్టుకుంటున్నట్టుగా ఫీలవుతాను. మా ఆవిడ యేదో పనిలో ఉండిపోయి నాకు టీ తెచ్చివ్వలేదనుకోండి దానిమీద కేకలేస్తాను. "రిటైరయినప్పట్నించి నేను నీ కళ్ళకు కనిపించడం లేదా!" అని ఇంటి టాప్ లేచిపోయేలా అరుస్తాను "అబ్బబ్బ! ఒక్క నిమిషం ఆలస్యమయితే చాలు... కొంప లంటుకపోయినట్టు కేకలేస్తారని" మా ఆవిడ టీ కప్పు పట్టుకొని ప్రత్యక్షమవుతుంది. ఇద్దరం కాసేపు ఒకరిమీదొకరం కారాలు మిరియాలు నూరుతూ టీతాగటమనే తంతును ముగిస్తాం. ఆ తర్వాత కాసేపు పేపర్ తిరగేస్తాను. కానీ పేపర్ మీద మనస్సు నిలవదు. ఎందుకంటే వార్తలన్నీ నిన్న టీవీలో చూసినవేగద... "చెత్త పేపర్! దీంట్లో యేమీలేద"ని విసుక్కుంటూ లేచి కాలకృత్యాలు తీర్చుకుంటాను. ఈలోగా మా ఆవిడ "ఇంట్లో ఇదిలేదు అదిలేదు" అని దండకం చదువుతుంటుంది. మళ్ళీ కాసేపు వాదన... కూరగాయల సంచి పట్టుకొని బయటకువెళ్ళడం. కూరగాయలు తెచ్చి పడెయ్యడం, మా ఆవిడ వంట మొదలెట్టడం. నేను స్నానపానాదులు ముగించుకోవడం. బ్రేక్‌ఫాస్ట్‌లాంటిది చెయ్యడం. ఆ తర్వాతేం చెయ్యాలి? అప్పట్నించి సమస్య ప్రారంభమౌతుంది. కాస్సేపు టీవీ ముందు కూర్చుంటాను. కానీ ఓ అరగంట కంటె ఎక్కువసేపు టీవీ చూడలేను. కళ్ళు స్ట్రెయినవుతాయి. ఆవులింతలొస్తాయి. పన్నెండున్నరకంత తింటాను. ఆ తర్వాత నిద్రొస్తుంది. కాస్సేపు పడుకుంటాను. యే మూడింటికో లేస్తాను. టీ చేసి పెట్టమని మా ఆవిడ మీద మళ్ళీ కేకలేస్తాను. పగలు మూడింటి నుంచి రాత్రి ఏడింటి వరకు టైమ్ అస్సలు గడవదు. యేవేవో పిచ్చి ఆలోచనలు. ఉద్యోగం చేస్తున్న రోజుల్లో చేసిన కొన్ని తప్పులు గుర్తొస్తుంటాయి. ఎటూతోచక మా అవిడనేదో అంటాను. ఆమె మాటకు మాట అప్పజెప్తుంది. "భర్త అన్న గౌరవం లేకుండా మాటకు మాటంటావా?" అని మళ్ళీ ఆమెతో పోట్లాట... మాటా మాటా పెరగటం... ఎప్పుడో జరిగిన సంఘటనల్ని తల్చుకోవడం నీదే తప్పంటే నీదే తప్పని వాదించుకోవడం. ఆమె కన్నీళ్ళు కార్చడం, అనవసరంగా దీన్ని బాధ పెట్టానే అని నేను బాధపడటం... రాత్రి కాస్సేపు టీవీ సీరియల్ చూడటం... సీరియల్స్ నిండా కుట్రలు, కుతంత్రాలు... ఎత్తుకు పై ఎత్తులు... ఛీ ఛీ! అనుకొని టీవీని తిట్టుకుంటూ కాస్సేపు గడపడం... మా ఆవిడ మాత్రం టీవీ సీరియల్స్‌ని చాలా సీరియస్‌గా చూస్తుందండోయ్... రాత్రి ఎనిమిదింటికి భోజనం చేసేసి బెడ్‌మీదకు చేరుకోవడం... ఎంతకూ నిద్ర రాకపోవడం, నన్నునేను, తిట్టుకుంటూనో, మా ఆవిడను తిట్టుకుంటునో ఏ అర్థరాత్రి దాటాకో నిద్రపోవడం... అయ్యా! ఇదీ నా దినచర్య"

"మీ దినచర్యలోనే పెద్దలోపముంది. అందుకే మీకు టైమ్ గడవడం పెద్ద సమస్యయిపోతున్నది".

"దినచర్యలోనే లోపముందా?"

"అవును... ఉదయం లేవగానే కాస్సేపు వాకింగ్‌కు వెళ్ళిరండి. తర్వాత కాలకృత్యాలు తీర్చుకోండి. మీ ఆవిడమీద ఎప్పుడూ విసుక్కోకండి. రిటైరయ్యాను కాబట్టి నన్నామె కేర్ చెయ్యడం లేదు అనే భావన మీలోనే ఉంది. ఆమెలో లేదు. ఎప్పుడూ పాజిటీవ్‌గానే... అంటే మిమ్మల్ని గూర్చి, మీచుట్టూ ఉన్నవాళ్ళను గూర్చి మంచిగానే ఆలోచించండి. రోజూ ఓ గంటసేపు పేపర్ తిరగెయ్యండి. పేపర్లలో వార్తలు మాత్రమే ఉండవు. జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలుంటాయి. ముఖ్యంగా ఎడిటోరియల్ పేజి చదవండి. తర్వాత కాస్సేపు ఓపిగ్గా మీ ఆవిడ చెప్పేదానిని ఇంటికేం కావాలో తెలుసుకొని వాటిని తీసుకురండి. ఇంటికొచ్చాక యే మిత్రుడితోనన్నా కాస్సేపు మాట్లాడండి. వీలైతే ఫోన్ ద్వారా లేకపోతే ఉత్తరాల ద్వారా. కాస్సేపు టీవీలో "డిస్కవరీ ఛానెలో", "నేషనల్ జాగ్రఫిక్ ఛానలో" చూస్తూ కాస్సేపు గడపండి. మధ్యాహ్నం కాస్సేపు పడుకొని లేచి యేదన్నా మంచి పుస్తకం చదువుతూ గడపండి. లేకపోతే యే వివిధ భారతి పాటలో వింటూ గడపండి. సాయంకాలం యేదన్నా సాహిత్య కార్యక్రమానికో, సంగీత కచేరీకో వెళ్ళిరండి..."

"మీరు చెప్పింది బాగానే ఉంది. ప్రయత్నించాలి".

అలనాటి హాస్యగీతాల స్వర్ణలత

హెచ్ రమేష్‌బాబు

తన స్వరంలో చిలిపితనం, చురుకుదనం, వ్యంగ్యాన్ని సమపాళ్లలో కలగలుపుకున్న మేటి గాయని స్వర్ణలత. ఒకింత మొరటుగా, గయ్యాళి గడుగ్గాయితనాన్ని ఒలకించి హాస్యగీతాల్ని పాడిన మలితరం గాయని. ఒకనాడు హాస్యగీతాలకు పెట్టింది పేరైన స్వర్ణలత ఈ తరం వారికి అంతగా తెలియకపోవచ్చుగానీ అపహాస్యం గాకుండా హాస్యగీతాన్ని, హాస్యగీతంలా పాడి మెప్పొందిన గాయని ఆమె.

స్వర్ణలత పుట్టింది కర్నూలుజిల్లా చాగలమర్రిలో 1929 మార్చి 10న. లక్ష్మీదేవి సుబ్బయ్య ఆమె తల్లిదండ్రులు. ఆమె ఇంట్లో అందరూ పాడేవారే. అందుకే బాల్యంలోనే పాడటం అలవర్చుకుని ప్రొద్దుటూరు ఫిడేల్ సుబ్బన్న వద్ద సంగీతంలో తొలిశిక్షణ పొందారు. ప్రొద్దుటూరులో (ఇంటర్‌దాక) చదువుతున్న కాలంలోనే పాఠశాలలో వేసిన నాటకాల్లో ప్రధాన పాత్ర పోషించింది. ఏడెనిమిదేళ్లపాటు వయోలిన్‌లో శిక్షణపొందిన ఆమె సంగీత ప్రధానమైన శ్రీకృష్ణ తులాభారం, తారాశశాంకం, చింతామణి, శ్రీకృష్ణ రాయభారం తదితర నాటకాల్లో నటించి పేరు తెచ్చుకుంది.

శాస్త్రీయ సంగీతం నేర్చుకున్న స్వర్ణలత తన పన్నెండవ ఏట కొల్హాపూర్‌రాజా ఆస్థానంలో తొలి కచేరి చేసింది. ఆమె గురువు జమాల్ కొల్హాపూర్‌కు స్వయంగా తీసుకువెళ్లి ఆ కచేరి చేయించగా రాజావారు ఆమె గాత్ర సౌందర్యానికి మెచ్చుకుని బంగారు పతకంతో సత్కరించారు. తర్వాత ప్రఖ్యాత సంగీత విద్వాంసులు కస్తూరి శివరామయ్యతో కలిసి కచేరీలు చేసిందామె.

స్వర్ణలత గానంవిన్న ప్రసిద్ధ 'ఆంధ్రజ్యోతి కంపెనీ' అధినేత ఎన్.మల్లికేశ్వరం చెట్టి, హెచ్.ఎం.వి. కంపెనీకి తీసుకెళ్లి ఆడిషన్ ఇప్పించారు. అక్కడే సినీ సంగీత దర్శకుడు మాస్టర్‌వేణు ఆమె గానం విని గ్రామఫోన్ రికార్డులు పాడేందుకు ఆమెను ఎంపిక చేశారు. అలా స్వర్ణలత తొలుత "కనవోయి నవయువకా", "కలిసిపోదామోయి రావోయి", "లేవనైనా లేవలేదే రాధికా" అన్న పాటలు హెచ్.ఎం.వి. వారి కోసం సాలూరు హనుమంతరావు సంగీతంలో పాడింది. ఆ వెంటనే ఆకాశవాణిలో లలితగీతాలు పాడే అవకాశం కూడా వచ్చిందామెకు.

ఆ రోజుల్లో శివరావు 'పరమానందయ్య శిష్యుల కథ' (1950) తీస్తున్నారు. ఆయన్ను బాగా తెలిసిన మల్లికేశ్వరం చెట్టి స్వర్ణలతను వెంటతీసుకెళ్లి పాడించారు. శివరావుకు ఆమె స్వరం నచ్చడంతో "పరమానందయ్య శిష్యులు" పాటలు పాడించారు. అలా స్వర్ణలత తొలుత పాడింది ఈ సినిమాలోనే అయినా ఆవెంటనే 'శివరావుతోనే కలిసి పాడిన 'మాయ రంభ'' ముందుగా విడుదలైంది. 'మాయరంభ' లో ఆమెపాడిన పాట "రాత్రి పగలనక నీవు".

తొలి పాట సినిమా విడుదలవుతూనే స్వర్ణలతకు ఎస్. రాజేశ్వరరావు 'చరణదాసి'లో "నేడే కదా హోయి... ఈనాడే కదా హోయి" అనే డ్యూయెట్ పాడింది. ఆ తర్వాత స్వర్ణలత హాస్యగీతాల గాయనిగా రెండున్నర దశాబ్దాలపాటు దక్షిణ భారత సినిమా రంగంలో వెనక్కి తిరిగి చూసుకోలేదు.

విచిత్రమేమిటంటే స్వర్ణలత పాడిన తొలిపాట హాస్యగీతం కావడం, అదీ హిట్ అవడంవల్ల ఆమెకు వరుసగా అలాంటి పాటలు పాడే అవకాశాలే వచ్చాయి. ఈ నేపథ్యంలో "తడికో తడికో" (అత్తా ఒకింటి కోడలే), "చిలకా చిక్కవే ఈనాడు" (వేంకటేశ్వరమహత్యం), ఏమయ్యా రామయ్యా" (బొబ్బిలియుద్ధం)" కొప్పునిండా పువ్వులేవె (జగదేకవీరుని కథ), 'అంచెలంచెలు లేని మోక్షము" (శ్రీకృష్ణార్జున యుద్ధం); 'ఏమిటీ ఈ అవతారం" (చదువుకున్న అమ్మాయిలు), రుక్మిణమ్మా రుక్మిణమ్మా" (ఉయ్యాల-జంపాల)', 'చిరునవ్వు చిందేటి' (మంగమ్మ శపథం), "చిట్టి పొట్టి చిన్నారి (వెలుగునీడలు), "రావయ్య మా యింటికి" (కులగోత్రాలు), వంటి హాస్య గీతాలు పాడిందామె. అయితే స్వర్ణలతకు బాగా పేరు తెచ్చిన పాటలు 'రంజుభలే రాంచిలుక' (ఆత్మబలం)', కాశీకి పోయాను రామాహరి (అప్పుచేసి పప్పుకూడు)', 'బలె బలె బలె యిరణ్య కశపుడరా' (గురువును మించిన శిష్యుడు)', గొల్లవారి వాడలోన కృష్ణమూర్తి '(కృష్ణ లీలలు), ఆడ నీవు ఈడ నేను (సత్యహరిశ్చంద్ర)

స్వర్ణలతకు వరుసగా కామెడీసాంగ్స్ పాడే అవకాశాలు వచ్చినా ఆమె "తాను ఇంతకన్నా బరువైన పాడగలను. అన్ని తరహా పాటలను పాడగలనని నిరూపించుకోగలను. అలాగని హాస్యగీతాలంటే నాకు ఇష్టంలేదని కాదు"ని ఓ సందర్భంలో 'విజయచిత్ర'లో చెప్పుకున్నారు. ఆమె తెలుగులోనేగాక కన్నడ, మలయాళ, తమిళ, హిందీ, సింహళభాషల్లో కూడా పాడారు. తెలుగులో అయితే రేలంగి-గిరిజ, రేలంగి-సూర్యకాంతం, రమణారెడ్డి-సంధ్య, పద్మనాభం-శారద, గిరిజల జంటలకు మాధవపెద్ది సత్యం, పిఠాపురం, ఘంటసాల బి. గోపాలం వంటి వారితో కలిసి ఆమె పాడిన యుగళ గీతాలు బహుళజనాదరణ పొందాయి.

అప్పుచేసిపప్పుకూడు తమిళవెర్షన్‌లో పాడిన "కాశీకి పోయాను రామాహరి" పాటకు తమిళనాడు ప్రభుత్వం "దల్‌వళి" బిరుదునిచ్చింది. సత్యం ట్రూప్‌లో చేరి రెండుసార్లు అమెరికా, న్యూయార్క్ పర్యటించి కచేరీలు చేసిందామె. పాండిచ్చేరికి చెందిన డాక్టర్ అమర్‌నాథ్‌ని వివాహమాడిన స్వర్ణలత 1979లో క్రైస్తవ మతం స్వీకరించిన తరువాత ఎక్కువగా క్రైస్తవ భక్తిగీతాలు పాడింది.

సినిమాల్లో అవకాశాలు తగ్గడంతో ప్రైవేట్ క్యాసెట్లు, కచేరీలు చేసిన స్వర్ణలత 1997లో తన అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి స్వంత ఊరికి వెళుతుండగా మార్గమధ్యమంలో కొందరు దుండగులు దాడిచేసి గాయపరిచారు. ఆ తరువాత ఆమె మార్చి 10న కన్నుమూసి తన స్వరయాత్ర ముగించారు. ఆ రోజు ఆమె పుట్టినరోజు కూడా.

స్వర్ణలత మరణించే నాటికి 15 ఏండ్ల క్రితమే సినిమాలకు దూరమైంది. సుమారు 500పైగా చిత్రాల్లో పాడిన 'తిశా ఏకాశ' (జగదేకవీరుని కథ), "విన్నావా నూకాలమ్మా" (రాణీరత్నప్రభ)", ఓ పంచెవన్నెల చిలక", "కాశీకిపోయాను రామాహరి" (అప్పుచేసి పప్పుకూడు) వంటి పాటలు రేడియోలో వింటున్నపుడో, ఏ ప్రైవేట్ టీ.వి. చానెల్‌లో చూసినపుడో అలాటి సినిమా పాటలు అభిమానులకు స్వర్ణలత తప్పకుండా గుర్తొస్తారు.

రంగుల జీవితం

రెండు చూపులు కలిసేచోట
రెండు హృదయాలు ఒకటే అవుతాయ్
రెండుకళ్ళు కలిస్తేనే
విశాల ప్రపంచం మరింత విశాలంగా కనిపిస్తుంది
మరిప్పుడు కళ్ళజోళ్ళు పెట్టుకున్నా
పవర్‌చాలక భూతద్దాల్లో వెతుక్కోవాల్సి వస్తోంది!
"కలిసివుంటే కలదు సుఖం" పాతచింతకాయ పచ్చడైపోతోంది
ఫ్యాషన్ ప్రపంచం
నవ నాగరికత ముసుగు తొడుక్కుంటున్నది
'ఉమ్మడి' ఆనందాలు చిన్నవిగా
చింతచెట్టు క్రింద చతికిలపడిపోతున్నాయి
రెండుకళ్ళు
విడాకులు కోరుకుంటున్నాయి
డబ్బుపొరలు
మబ్బులుగా కమ్మేస్తున్నాయి
బంధుత్వాలు బందీగొలుసులు
త్రెంచేసుకుంటున్నాయి

ప్రేమపావురాలు గగనం నుండి భూమి మీద నడిచి
'మళ్ళీ' లేచిపోతున్నాయి
పండుగలు పబ్బాలు క్షణకాలం మెరిసి
తళుక్కున మాయమైపోతున్నాయి
జీవితంలో ఆనంద క్షణాలు
బ్లాక్‌అండ్ వైట్ ఫొటోలల్లో తొంగి
చూసుకుంటున్నాయి.
రంగు రంగుల ప్రపంచంలో రెక్కలు విప్పి ఎగిరినా
పక్షిఅందం 'జంట' గానే అందం
ఇంద్రధనస్సులోని రంగులన్నీ
కలిసున్నప్పుడున్న అందం
ఒకొక్కటే విడిపోతూ ఒంటరైతే
ఎర్రరంగు
రక్త రూపమై కనిపించేంత భయంకరం
ఆ ఇంద్రధనస్సే కుటుంబ బంధం
ఆ రక్త రూపమే ఒంటరి జీవిత వికృతరూపం

-చలపాక ప్రకాష్

వలస ఆకాశం

మా పల్లె...నగరానికి నడిచిపోతున్నప్పుడు
మా ఊరికి అనుకోని అతిథిని!
మూడు పదుల నీటి రంధ్రాల తర్వాత
బావిలోని నీటి చెలమ ఎండిన తర్వాత
ఆకుపచ్చని తివాచీపై నడవడం ఓ భ్రమ
రచ్చబండ, మాటల గుచ్చంలా
ఆకాశనేత్రం వంక చూచి
నాగలి మట్టిలోకి జారిన జీవనదృశ్యం
అదృశ్యమయిన వేళ
మా ఊరికి అనుకోని అతిథిని!
వాతావరణ చెట్టును, మృదువుగా తాకిన చేతులు
కాకుల గుంపు విహారాన్ని చూచిన కనులు
కన్నీటి బిందువుల వెనుక దాక్కున్నాయి
పట్టు పరికిణీల, బొమ్మల పెళ్ళిళ్ళ విందులో
అరిటాకు కింద రూపాయి కాసులా విరిసిన పల్లె
జీవన చిత్రం, అదృశ్యమయ్యాక
మా ఊరికి అనుకోని అతిథిని!
రెండు దశాబ్దాల వలస తర్వాత
మనుషులు, జీవనవలయకోసం
మట్టిని, వదిలి వెళ్ళాక
మోసకారి మేఘం, వంక చూస్తున్నాను.
నెర్రెలు బారిన నేలను కన్నీటితో అభిషేకిస్తున్నాను
నదిపై మూడు వంతెనలు మొలకెత్తాక
సామ్రాజ్యవాదం మా ఊరికి నడిచొచ్చాక
వలసపోయిన పాదముద్రలను వెదుకుతూ
డొంక దగ్గర ఉరితాళ్ళు బూడిదగా మారిన
దుఃఖ సమయాన్ని వెదుకుతూ
మా ఊరికి అనుకోని అతిథిని!
స్మశాన నిశ్శబ్దంలా ఉన్న ఊరు
ఒకనాటి నా వలసను ప్రశ్నించడం మరిచింది.

-అరసవిల్లికృష్ణ

ADVOCATE

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

యం.ఆర్.వో. సర్టిఫికేట్ తీసుకోండి

నా కుమార్తె ధనలక్ష్మి వివాహం 7-3-91లో జరిగింది. అప్పటికి ఆమె వయస్సు 19 సంవత్సరాలు. రాజమండ్రి వాస్తవ్యుడైన వరుడు బి. వీర వెంకటసత్యనారాయణతో పెండ్లి జరిగింది. ఆయన తండ్రి బాబురావు స్టేట్ బ్యాంకు ఉద్యోగి. పెండ్లి అనంతరం ఆయన చనిపోయాడు. ఆ ఉద్యోగం కుమారుడికి వచ్చింది. స్టేట్‌బ్యాంకులో అటెండర్‌గా జాయిన్ అయ్యాడు. ఆయనకు ఇద్దరు మగపిల్లలు. పెద్దవాడికి 12 సంవత్సరాలు, రెండవవాడికి 9 సంవత్సరాలు ఉన్నాయి. కూతురు ధనలక్ష్మి అనారోగ్యం కారణంగా 22-8-1999లో చనిపోయింది. పిల్లలు ఇద్దరు మా వద్దనే ఉంటున్నారు. వాళ్లకు తండ్రి తరుపున, తాత తరుపున ఆస్తులు లేవు. పిల్లల తండ్రి బి. సత్యనారాయణ 25-12-2004లో చనిపోయాడు. పిల్లలకు బ్యాంకు తరుపున వచ్చే బెనిఫిట్స్ కోసం సిబ్బందిని అడిగితే అతను వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని, ఆ అమ్మాయిని పెండ్లి చేసుకున్నట్లు అధారాలు ఉన్నాయని, లాయర్ ద్వారా నోటీస్ ఇచ్చిందని తెలిపారు. ఆ అమ్మాయికి పది సంవత్సరాల వయస్సు గల కుమార్తె ఉన్నదని, ఆయన వల్లనే జన్మించిందని తెలుపుతోంది. ఆమెకు లోగడ భర్త ఉన్నాడు. అతనితో చట్టపరమైన విడాకులు తీసుకోలేదు. అయిన లాయర్ ద్వారా బ్యాంకుకు నోటిస్ ఇచ్చింది. బ్యాంకు సిబ్బంది మీరు ఉభయులు ఒక అవగాహనకు వచ్చి సంప్రదించాలని అంటున్నారు. మాకు లీగల్ లాయర్ కూడా లేడు. ఎంఆర్ఓ గారు రేపు మాపు అని చెప్తూ ఎంక్వయిరీ చేసి ఇస్తాం అని జాప్యం చేస్తున్నారు. ప్రస్తుతం నా వయస్సు 61 సంవత్సరాలు. నేను క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాను. కోర్టుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరగలేకుండా ఉన్నాను. కనుక దయవుంచి తల్లిదండ్రుల లేని అనాథ పిల్లలకు తగు న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నాను.

చల్లా జనార్ధన్,
ఖమ్మం జిల్లా.

మీ వద్ద పెరుగుతున్న బిడ్డల తండ్రి తాలుకు బ్యాంకులో రావలసిన బెనిఫిట్స్ కోసం యం.ఆర్.ఓ గారు ధృవీకరించిన వారసత్వ ధృవపత్రం తప్పనిసరిగా కావాలి. మీరు ఆ ధృవపత్రం చూపిస్తూనే బ్యాంకువారికి అర్జీపెట్టుకోవలసి ఉంటుంది. దరఖాస్తు పెట్టుకున్న **15** రోజులు లేదా **30** రోజుల్లో యం.ఆర్.ఓ గారు వారసత్వ ధృవపత్రం ఇవ్వాల్సి ఉంటుంది. మీ విషయంలో బెనిఫిట్స్ రావడానికి ఇంకా మీరు బ్యాంకుకు సరియైన పత్రాలతో సంప్రదించినట్టుగా లేదు. మీరు యం.ఆర్.ఓ గారి వద్ద ఆ పత్రం తీసుకొని బ్యాంకు వారికి అర్జీ పెట్టుకోండి. యం.ఆర్.ఓ గారి వద్ద ఆలస్యమవుతుంటే ఆర్.డి.ఓని లేదా కలెక్టర్‌ని కలవండి.

ఆ తర్వాత తన భార్య అని వస్తుందంటే ఆమె నోటీసు పూర్వాపరాలు, తెలుసుకోండి. మీకు తెలిసినావిడే అయితే మాట్లాడండి. ఆమె నిజంగా ఎటువంటి సంబంధం లేనట్లవుతే పోలీసుకేసు పెడతామని చెప్పండి. అప్పటికి ఆమె బ్యాంకు వారికి మీ డబ్బులు మీకు (పిల్లలకు) రాకుండా అడ్డుపెడితే సివిల్ దావా వేసుకోవలసి ఉంటుంది. ఆదావాలో ఆమె పూర్వపు భర్తకు భార్య అని ధృవపత్రాలు, వోటరు లిస్ట్ లాంటివి సేకరించండి. మీరు న్యాయవాదిని పెట్టుకునే స్థోమతలేకపోతే జిల్లా న్యాయస్థానంలో అర్జీపెట్టుకోవచ్చు. వారే పరిశీలిస్తారు. ముందు యం.ఆర్.ఓ గారి వద్ద సర్టిఫికెట్ తీసుకుని ప్రయత్నించండి. మీ అమ్మాయి (పిల్లలతల్లి) **1999**లో చనిపోయిందంటున్నారు. కాబట్టి అంతకుముందు పెండ్లి అయ్యిందని చెప్పినా అది చెల్లనేరదు.

పెద్దకొడుకుగా నాకు మా నాన్న ఉద్యోగం విస్తారా?

మా నాన్న గారు ఆర్.టి.సిలో ఎ.డి.సి.గా పనిచేస్తూ పెరాల్‌సిస్ స్ట్రోక్ వలన మరణించారు. మా నాన్నకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు వున్నారు. చనిపోయిన 6 నెలలకు రావలసిన బకాయిలు ఇచ్చేసారు. నేను పెద్ద కొడుకును, 10వ తరగతి ఫెయిల్ అయ్యాను. మా తమ్ముడు డిగ్రీ పాసయినాడు. కంప్యూటర్ టీచర్‌గా పనిచేస్తున్నాడు. మా నాన్నగారు చనిపోయిన తర్వాత కొడుకుగా కాంట్రాక్ట్ ప్రాదిపదికన. నాకు ఆర్.టి.సి. ఉద్యోగం ఇస్తారా! పెద్దకొడుకుగా నాకే ఉద్యోగం ఇమ్మని మా కుటుంబ సభ్యులు అందరూ ప్రతిపాదించారు. ఆర్.టి.సి. అధికారులను కలిస్తే 10తరగతి లోపు ఉద్యోగాలు లేవు. 10 ప్యాసయితే చూద్దాం అని అంటున్నారు. పెద్దకొడుకుగా మా కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యత వుంది. కావున నాకు ఉద్యోగం రావాలంటే ఏం చేయాలి. ప్రస్తుతం నేను ఆర్.టి.సి. లో ఒక కాంట్రాక్టర్ దగ్గర 1000కి పెట్రోల్ బంక్‌సెక్షన్‌లో పనిచేస్తున్నాను. తర్వాత మా నాన్నగారి అమ్మగారు అనగా మా నానమ్మగారు మీకు వచ్చిన అమౌంట్‌లో నాకు కొంత ఇవ్వండి లేకపోతే ఆర్.టి.సి. అధికారులను కలుస్తాను అని రోజూ అల్లరి పెడుతోంది. పై వాళ్ళు మా నానమ్మకి ఆర్.టి.సి. అధికారులను కలిస్తే వేరేగా నీకు పోషకారంగా ఇప్తిస్తారు అని సలహా చెప్తున్నారు. మా నానమ్మగారికి ఈ వచ్చిన అమౌంట్‌లో గాని వేరేగా ఏమైనా హక్కులు వున్నాయా! సలహా ఇవ్వగలరు.

ఎస్.ఎస్.ఎస్
విశాఖపట్నం.

కనీసం 10 తరగతి పాసవకుండా గవర్నమెంట్ ఉద్యోగం రాదు. ఈ రోజుల్లో ప్యూన్‌కూడ 10 తరగతి అర్హతగా అడుగుతున్నారు. నీ అర్హతకు తగ్గ ఉద్యోగం ఖాళీ ఉంటేనే ఇస్తారు. మీ నానమ్మని పోషించాల్సిన మీ నాన్నగారు చనిపోయారు. కావున ఆమెను పోషించే భారం మీదే అవుతుంది. కావున ఆ వచ్చిన అమౌంట్‌లో ఆమెకు కూడ కొంత ఇవ్వాల్సి ఉంటుంది.

బీట్‌రూట్ బర్ఫీ

కావలసిన వస్తువులు:

బీట్‌రూట్ తురుము	:	రెండు కప్పులు
పంచదార	:	రెండు కప్పులు
బొంబాయి రవ్వ	:	అర కప్పు
ఏలకుల పొడి	:	ఒక టీ స్పూన్
నెయ్యి	:	అర కప్పు
జీడిపప్పులు	:	పది

తయారు చేసే విధానం: బాండీలో నాలుగు టీ స్పూన్లు నెయ్యి వేసి జీడిపప్పు వేయించి తీసిన తరువాత బొంబాయి రవ్వను ఎర్రగా వేయించాలి. వేయించిన రవ్వ, బీట్‌రూట్ తురుము, పంచదార వేసి ఉడికించాలి. కొంచెం ఉడికిన తరువాత స్టౌను తగ్గించి మిగిలిన నెయ్యి పోస్తూ ఉడికించాలి. కొద్ది సేపటికి హల్వా మాదిరిగా ముద్దలా అవుతుంది. అప్పుడు నెయ్యి పైకి తేలుతుంది. నెయ్యి రాసిన ప్లేటులోకి బీట్‌రూట్ హల్వాను తీసుకుని సమంగా సరిచేసి జీడిపప్పును అలంకరించాలి. కొంచెం చల్లారిన తరువాత మనకు నచ్చిన ఆకారంలో ముక్కలు కోసుకోవాలి. కొత్త రుచితో కలర్‌ఫుల్ బర్ఫీ పది నిముషాల్లో రెడీ.

తీపి ఇడ్లీలు

కావలసిన వస్తువులు:

బొంబాయి రవ్వ	:	ఒక కప్పు
పాలు	:	ముప్పావు కప్పు
పెరుగు	:	ముప్పావు కప్పు
వంటసోడా	:	పావు టీ స్పూన్
కిస్‌మిస్	:	రెండు టీ స్పూన్లు
పంచదార	:	అర కప్పు
నెయ్యి	:	రెండు టీ స్పూన్లు

తయారుచేసే విధానం: బాండీలో నెయ్యి వేడిచేసి రవ్వను లైట్‌గా వేయించాలి. దీనిని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. పాలు, పెరుగు, పంచదార, వంటసోడా కలిపిన మిశ్రమంలో ఈ రవ్వను వేసి కలపాలి. ఇడ్లీ పిండిని పది నిముషాలు నాన నివ్వాలి. తరువాత ఇడ్లీ ప్లేట్స్‌కు నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని వేసి ఇడ్లీ మాదిరిగా ఉడికించాలి. అయితే వీటిని మామూలు ఇడ్లీల కంటే ఎక్కువగా మరో ఐదు నిముషాలు ఉడికించాలి. ప్లేట్లలో ఇడ్లీ పిండి వేసినప్పుడే దానిపై కిస్‌మిస్‌తో అలంకరించాలి. కొత్త వెరైటీ తీపి ఇడ్లీలు రెడీ. అతి తక్కువ సమయంలో వీటిని తయారుచేసుకోవచ్చు. పిల్లలు చాలా ఇష్టంగా తింటారు.

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్
- కొత్త కోర్సుల వివరాలు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి.న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'మాథ్స్ స్కిల్స్'
- పోటీ పరీక్షల మెటీరియల్, మోడల్ పేపర్స్
- కెరీర్ గైడెన్స్
- ప్రతివారం ఓ ప్రత్యేక సమాచారం
- 'వ్యక్తిత్వవికాసం'

దీపిక

చందాదారులుగా చేరండి

సమాచారం

మీ ముంగిట నిలుస్తుంది

ఇలా అందరికీ అవసరమైన సమాచారమందించే

ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక

అమూల్యమైన సమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ.150లు, పోస్టు ద్వారా రూ.160లు

అర్థసంవత్సర చందా : ఏజెంటు ద్వారా రు.80లు, పోస్టుద్వారా రూ.85లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ./డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్. ఫోన్: 276645420, 27663761

మేనేజర్: 27673787, ఫ్యాక్స్: 2763921.

Website: www.prajasakti.com, e-mail: prajasakti@hotmail.com